

మమతకూ - మానవత్వానికీ ప్రతిరూపం
ఊర్వశి శారద నటనకు మరో కలికితురాయి
గుత్తికొండ గోపాలరావు
దేవీశంకర్ పిక్చర్స్ వారి
విశాలి
నిర్మాతలు: కె. రామమోహనరావు, వి. అప్పారావు
దర్శకత్వం, కూర్పు: ఎ. సంజీవి, మాటలు, పాటలు: ఆచార్య ఆత్రేయ
TARAKA RAMA

ఉత్తరాలు

పాఠకులకీ, రచయిత(త్రు)లకీ మా దసరా శుభాకాంక్షలు.—సం॥

కథలు

ఈ వారం (14—9—73) కథలో "రంగుల కల" చాలా బాగుంది. ఈ కథ చదువుతుంటే యదార్థంగా జరుగుతున్నట్లనిపించింది. ఈ కథలోని ప్రతి పాత్ర ఎంతో నైపుణ్యంతో చిత్రీకరించారు రచయిత్రిగారు. రచయిత్రిగారు చివరికి మధుసూదన్ ఎవరికీ పేదవాడిగా చిత్రీకరించినందుకు చాలా బాధపడ్డాను. ఈ కథ నేటి రచయిత (త్రు) లకు ఓంబటిలా భవిష్యత్తులో నిలుస్తుంది. విషాదంతో నడిచిన ఈ కథ ముగింపు చాలా బాగుంది.

—గుండేటి గంగాధర్ (బుకవాడ, జగిత్యాల)

* * *

"వాణిశ్రీ" ముఖచిత్రంతో వెలువడిన 14—9—73 ఆంధ్రసచిత్ర వారపత్రిక పర్యాకర్షణీయంగా ఉంది. ముఖ్యంగా కె. వి. ఎస్. శర్మగారి "నిపుణుల కథలు" నన్నెంతో విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. నిపుణుల కమిటీలు. ప్రభుత్వం ఏ పనినైనా అంతులేని జాప్యం చేయటానికి తోడ్పడుతున్నాయి. ఆ నిపుణులందరూ కూడా ప్రభుత్వానికి అనుకూలురే. ఇంక ప్రజలకు న్యాయం ఎట్లా కలుగుతుంది? —సి. రామకృష్ణ (నెల్లూరు)

* * *

14—9—73 సంచికలోని "రంగుల కల" కథ చాలా బాగుంది. ఈ కథల రచయిత్రుల యొక్క రచనలకీ, వారి జీవితానికి తేడ ఏముంటుందో చూపించారు. రచయిత్రిగారికి నా ధన్యవాదాలు. —కె. వి. గుప్త (విశాఖపట్నం)

* * *

క్రిందటి వారం పత్రికలో ప్రచురించిన "శంఖంలో పోసిన తీర్థం" కథ, నేటి ఇంజనీరింగు ఫీల్డులో వున్న స్థితిని ప్రతిబింబించింది. కాని అమెరికాలో బి. ఇ. అనే డిగ్రీ లేదు. ఇక్కడి బి. ఇ.ని వారు అక్కడ బి. ఎస్. అంటారు. ఈ సవరణ "సిల్లీ"గా ఉందని నేను భావించటం లేదు.

—వి. కె. శర్మ (హైదరాబాదు)

సీరియల్

"చరితార్థులు" సీరియలు నవల హాయిగా సాగిపోతున్నది. ఇందు శిరి విజయసారథి పాత్రలను రచయిత్రి తీర్చిదిద్దినట్లు రచించినారు. విజయసారథి పాత్ర చాలా విశిష్టమయినది. మొదటి నుంచి ఈ కథ పాఠకులను ఆకర్షించినది.

—ఆర్. వి. లక్ష్మి (నెల్లూరు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)
శుక్రవారం : 5-10-73
శ్రీ ప్రమాదినామ సం॥ ఆశ్వయుజ శు. ...
సంపుటము : 67 సంచిక :
స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక


మానవత్వపు
విలువలు తెలియజెప్పి,
బ్రతుకు బాటలు
పరిదిద్దిన
కథానాయకుని కథ
కృష్ణకిషోర్ ప్రొడక్షన్స్
మమత
కథ, నిర్మాత
కె.సి.శేఖర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
పి.చంద్రశేఖరరెడ్డి B.A.
VIJAYA

శరన్నవరాత్రులు


ప్రతిసంవత్సరమూ వచ్చే ప్రధానమైన పండుగల్లో శరన్నవరాత్రులు కూడా ఉన్నాయి. వీటికే దేవీనవరాత్రులు అనే పేరు కూడా ఉన్నది. ఇవి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమితో ప్రారంభమై మహార్నవమితో ముగుస్తాయి. అయినా వీటిముందు, వెనుక దినాలు కూడా ముఖ్యమైనవే! నవరాత్రుల ప్రారంభానికి ముందు దినం— భాద్రపద బహుళ అమావాస్య— అదే— మహాలయామావాస్య. మహర్నవమికి తర్వాతి దినం విజయదశమి. మొత్తంమీద ఈ పండుగ పదకొండు దినాలు!

ఈ పండుగరోజులు పిల్లలకే కాకుండా పెద్దలకూ, పురుషులకే కాక స్త్రీలకూ, విద్యాభిలాషులకే కాక విజయాభిలాషులకూ ముఖ్యమైనవి.

దుర్గా, లక్ష్మీ, సరస్వతులు ముగ్గురూ శక్తిరూపాంతరాలని అందరికీ తెలుసు. వీరిలో దుర్గ విజయాన్నీ, లక్ష్మి సంపదనూ, సరస్వతి విద్యనూ ప్రసాదించే దేవతలు! ఈ నవరాత్రులలో వీరి ముగ్గురి పూజలూ జరుగుతాయి. తొలి మూడు రోజులూ దుర్గాదేవికీ, మధ్య మూడు రోజులూ లక్ష్మీదేవికీ, చివరి మూడు దినాలూ సరస్వతీదేవికీ ప్రధానమైనవని అంటారు. వీరు ముగ్గురినీ పూజిస్తే త్రిమూర్తులనూ పూజించినట్లు వారు తృప్తిపడతారు.

ఇది పిల్లల పండుగరోజులు! ఆడపిల్లలు వీటికోసం నెల్లాళ్ళ ముందరనుంచీ ఎదురుచూస్తూ ఉంటారు. వీధుల్లోకి అమ్మకానికి వచ్చిన రంగురంగుల బొమ్మలను — ఆకర్షణీయంగా ఉన్నవాటిని కొంటారు. కొని, పాత పెట్టెల్లో దాచిపెట్టి వుంచిన బొమ్మల దుమ్ము దులిపి, శుభ్రంచేసి, వాటితోసహా అమావాస్యనాడే— ఒక గదిలో పలకమెట్లమీద వాటిని పేర్చుతారు. వాటికి ప్రతిదినం ఏదో ఒక ఉపాహారం నివేదనచేసి, సాయంకాలం బంధుమిత్రులను, ఇరుగుపొరుగులవారిని ఇతరులను పిలిచి, ఆ ఉపాహారాన్ని పంచిపెడతారు. సీతాకోకచిలుకలవలె రంగురంగుల దుస్తులతో పేరంటానికి పిలువ వెళ్ళే బాలికలను చూస్తే కన్నులపండువుగా ఉంటుంది. ఈ బాలికలకు ప్రోత్సాహం యిస్తూ వెనకనుండి కార్యకలాపాలు సాగించే మహిళలకు ఇందులో ప్రాముఖ్యం లేదని అనుకోలేము.

ఇప్పుడు పట్నాల్లో నాను మాత్రా నశిస్తే కొన్ని పల్లెటూళ్ళలోమాత్రమే



[illegible] గొలకల (గాజాల) పై [illegible] బడులలో చదువుతున్న బాలుర ఆనందాతిరేకానికి తార్కాణం.

దసరా సెలవు లైన ఈ పదిరోజులూ బాలురు రంగురంగుల కాగితాలు అతికించిన విల్లు బద్దల బాణాలు పట్టుకొని, తమ సైన్యానికి నాయకుడైన ఉపాధ్యాయుడు మార్గదర్శి కాగా, ఇంటింటికీ పోయి, 'జయ విజయీభవ జయ రామచంద్ర' మొదలైన మకుటాలతో పదాలు పాడి, గృహస్థులను మెప్పించి, అయ్యగారికి కానుకలు, పాడినవారికి పప్పుబెల్లాలూ సంపాదించడం పరిపాటి!

శిశువుల అక్షరాభ్యాసానికి ఇదే తగిన సమయం. విజయదశమినాడు అక్షరాభ్యాసం చేసి, పిల్లలను బడికి పంపడం భారతీయుల ఉత్తమ సంప్రదాయం! కలిగినవారు నాడు బడికి వచ్చిన బాలబాలికలకు కొత్త పలకలు, బలపాలూ, పుస్తకాలూ పంచిపెట్టడమున్నా కలదు.

ఈ నవరాత్రులలో దుర్గకూ సరస్వతీదేవికీ ఉన్న ప్రాధాన్యం లక్ష్మీదేవికి ఉన్నట్లు కానరాదు. దేవీ ఉపాసకులు నవరాత్రులలో దుర్గాదేవిని గాని, ఆమె రూపాంతరమైన లలితాంబనుగాని పూజిస్తారు. దేవీ ఉపాసకులు ఉదయం స్నానాదులు నిర్వర్తించుకొని దేవిని ఆరాధించి, రాత్రి వరకూ ఉపవాసముండి, సహస్రనామార్చన జరిపి, ఆ తర్వాతనే—అతిథి పూజానంతరం భుజించడం ఆచారం! ఈ విధంగానే కొందరు ఈ నవరాత్రులూ సరస్వతీపూజను వైభవంగా జరుపుతారు. చక్కగా అలంకరించిన గదిలో గాని, మంటపంలో గాని ఉన్నతమైన ఆసనం మీద సరస్వతీ విగ్రహాన్ని ఉంచి, నిత్యమూ ఉదయ, సాయంకాలాల్లో పూజలు చేసి, రాత్రి అందరినీ ఆహ్వానించి, సంగీతం, హరికథాకాలక్షేపం మున్నగు వినోదాలతో వినోదింపజేసి, చందన తాంబూలాదులతో సత్కరించడం ఒక సంప్రదాయం. క్షీణిస్తూ ఉన్న ఈ సంప్రదాయాన్ని కాపాడుకోవడం విధిగా మనం భావించవలసి ఉన్నది.

మహర్నవమినాడు విజయ దశమినాడు పూర్వపు రాజులు సభలు చేసేవారు. మహా[illegible]నాడు [illegible]లలోనూ, వర్తకుల

ప్రదర్శనంలోనూ, ఆయుధ నైపుణ్యం లోనూ పోటీ పరీక్షలు జరిగేవి. మర్నాటి పగలో విజేతలకు సత్కారాలు జరిగేవి. రాజుల విజయయాత్రకు విజయదశమి శుభదినం. ప్రభువులు వీరులకు, సేనాధిపతులకూ ప్రోత్సాహాన్ని కలిగిస్తూ, బహుమానాలతో పాటు బిరుదాలను ప్రసాదించే వారు. ఉత్సాహపూరితులైన వీరులు యుద్ధాల్లో విజయాన్ని సాధించడానికి ఇవి దోహదాన్ని ఇచ్చేవి.

ఉత్తర దిక్కుగా పోయిన విరాటుని గోవులను కయ్యానికి కాలు దువ్విన కౌరవులు తోలుకొని పోగా, వాటిని విడిపించడానికి అర్జునుడు ఒక్కడూ వెళ్ళడం, ఉత్తరుడు సారథ్యం చెయ్యడం ప్రసిద్ధమే! అప్పుడు అర్జునుడు శ్మశానభూమిలో శమీవృక్షం పైని దాచిన తన ఆయుధాలను తీసుకుని యుద్ధానికి వెళ్ళి, తానొక్కడే శత్రువుల నందరినీ జయించాడు. విజయుని విజయానికి విజయదశమి తిథి ఎక్కువ సహకరించిందని. ఆ కారణంవల్లనే శివాజీ వంటివారు నాడే జైత్రయాత్రకు బయలు దేరేవారట! యుద్ధాలకు బయలుదేరక పోయినా, మొన్న మొన్నటివరకూ రాజులు నాడు దర్బారు జరపడం ఒక సంప్రదాయంగా ఉండేది. మైసూరు మహారాజా వారి దర్బారు చూసి ఆనందించడానికి దేశం నలుమూలలనుంచి ఇప్పటికీ ప్రజలు వెళ్తూ ఉండడం ప్రసిద్ధమే!

విజయం ప్రధాన లక్ష్యంగా గల యీ పర్వదినాల్లో జయాధిదేవత దుర్గాదేవికే లక్ష్మీ, సరస్వతులకంటె ప్రాముఖ్యం ఏర్పడింది. ఆమెకే 'దేవి' అనే పేరు రూఢమయింది. 'దేవీ నవరాత్రులు' అనే మాట వినబడగానే ఆమె పేరే ముట్టమొదట స్ఫురణకు వస్తుంది.

దుర్గాదేవి శివుని అర్ధశరీరంగా ఉన్న పార్వతీదేవియొక్క రూపాంతరం. చండిక అన్నా, శివాని అన్నా ఈమెయే!

పూర్వం చండాసురుడు, ముండాసురుడు మొదలైన క్రూరులను— ప్రజాహింసకులను సంహరించి, ప్రజానీకాన్ని ఉద్ధరించడానికి ఈమె చండికగా అవతరించింది. చండాసురుని సంహరించిన కారణాన— ఈమెకు చండిక అనే పేరు కలిగినట్లు తెలుస్తున్నది.

క్రూరులైన రాక్షసులను చూడగానే ఈమెకు విపరీతమైన కోపం కలిగింది. అప్పుడు దేవిముఖం కాళీవర్ణం కలిగి — నల్లబడిపోయింది. అందువల్లనే ఈమె 'కాళి' అయినదట! ఈమె ముఖంనుండి కాళి అవతరించినట్లున్నూ చెప్తారు. అందువల్లనే ఈమె మహాకాళి అయింది.

ఈమెకు రక్తబీజుడనే రాక్షసునితో యుద్ధం సంభవించింది. అతని రక్తం నేలమీద పడితే, ఒక్కొక్క బిందువునుంచీ రాక్షసులు ఉద్భవిస్తారట! అందువల్ల ఆ రాక్షసుని రక్తం నేలమీద పడకుండా ఈమె తాగివేసిందట! కాళీదేవికి జంతుబలి యివ్వడానికి యిదే కారణమేమో!

పూర్వకాలంలో దుర్గుడనే రాక్షసుడు ఉండినాడట! అతడు సామాన్యజనులనే కాకుండా తపస్సు చేసుకుంటున్న మునులను కూడా హింసించేవాడు. మునులు వానిబాధలు పడలేక పరమేశ్వరునితో మొరపెట్టుకోగా — ఆ రాక్షసుని శిక్షించడానికి ఆయన పార్వతీదేవిని పంపించాడు. ఆమె వింధ్యపర్వతానికి పోయి, అక్కడ తపస్సు చేసి, తన తపోబలం మూలంగా ఒక శక్తిని సృజించింది. శక్తియే కాళరాత్రి. పార్వతీదేవి ఆదేశానుసారం కాళరాత్రి దుర్గుని సన్నిధికి వెళ్ళింది. అతనిదగ్గర ఈ శక్తి ఏమీ పని చెయ్యలేకపోయింది. అతడు ఈ కాళరాత్రిని బంధించడానికి సిద్ధపడ్డాడు. ఈమె భయపడి వెనుకకు పరిగెత్తింది. ఆ రాక్షసుడు ఈమెను వెంటతరిమాడు. వింధ్యవాసిని అయిన పార్వతీదేవి ఎక్కువ కోపించి, ఆ దుర్గుణ్ణి సంహరించింది. దుర్గుణ్ణి సంహరించినందువల్లనే ఈమెకు 'దుర్గ' అని పేరు వచ్చిందని చెప్తున్నారు.

దుర్గ సాటిలేని శక్తి కలది. ఆమె శక్తిస్వరూపిణి. ఆమెను ఆరాధించి కొలిచే వారికి పూర్ణమైన శక్తి కలిగి, కోరిన కోరికలు నెరవేరుతాయని మనవారి అభిప్రాయం.

"కాత్యాయనాయ విద్మహే
కన్యకుమారి ధీమహి
తన్నో దుర్గిః ప్రచోదయాత్."

'గౌతమ' ●

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

మరల ఢిల్లీ పిలుపు

మరల ఢిల్లీ రాష్ట్ర నాయకులకు పిలుపు వచ్చింది. శ్రీయుతులు పి. వి. నరసింహారావు, చొక్కారావు, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, మండలి వెంకటకృష్ణారావు, భాష్యం శ్రీరామమూర్తి, వెంగళరావు, బి. వి. సుబ్బారెడ్డి మొదలయిన ప్రముఖులందరూ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో విస్తారంగా మాట్లాడి, కేంద్ర నాయకులతో చర్చలు జరుపుతారు. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి గాంధీకి ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి తగు సూచనలు చేయవచ్చునని, ప్రత్యేక వాది శ్రీ పి. బి. సూర్యనారాయణరాజు మొదలయినవారు అంటున్నారు. ఏదేమైనా, విశాలాంధ్ర సమస్యలలో వ్యగ్రమైన అంధకారం మాత్రం ఏమీ తగ్గేటట్టు కనపడటం లేదు.

శ్రీ ఫెర్నాండెస్ ధోరణి

దక్షిణమధ్య రైల్వేలోని ఫైర్‌—షోలా పూర్ డివిజనును మధ్యరైల్వేలో కలపాలనే ఉద్యమాన్ని సమర్థిస్తూ, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేస్తున్న ప్రకటనలు అన్నివర్గాల వారికీ ఆశ్చర్యం కలిగించాయి. గుంతకల్లు డివిజనును దక్షిణ రైల్వేనుంచి విడదీసి దక్షిణమధ్య రైల్వేకు చేర్చడం గురించి ఆయన వాదం మరింత ఆశ్చర్యం కలిగించింది. నిజానికి ఆ ఊరికి ఈ ఊరెంత దూరమో, ఈ ఊరికి ఆ ఊరు అంతే కదా!

రాష్ట్రస్థాయి అధికారభాషా సదస్సు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగును అధికార భాషగా నిర్ణయిస్తూ 1966 లోనే శాసనం చేసినా, ఇంతవరకు ఆ శాసనాన్ని అమలుపరచడానికి అధికారభాషా కమిషను, సెక్రటేరియట్‌లో ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం, రాష్ట్రవ్యాప్తంగా సమగ్రమైన విధానం రూపొందించాలని, సెప్టెంబర్ 8, 9 తేదీల్లో జూబిలీహాలులో జరిగిన రాష్ట్రస్థాయి అధికారభాషా సదస్సు తీర్మానించింది. ఈ సదస్సును గవర్నరు శ్రీ ఖండూభాయి దేశాయి ప్రారంభించారు; పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎ. శరత్‌సింహా అధ్యక్షత వహించారు. డాక్టర్ బి. వి. కేస్కర్, డాక్టర్ మోతీబాబు, శ్రీయుతులు వేమూరి ఆంజనేయశర్మ, సాధూలాల్ జైన్, శంకర్ దయాళ్ సింగ్ ప్రసంగించారు. రాజ్యభాషా ప్రచారసమితి ఆంధ్రశాఖ అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి స్వాగతం చెప్పారు. నగరాలు, గ్రామాల స్థాయి, విద్యా విధానం— ఈ మూడు అంశాలపై ప్రతినిధులు మూడు బృందాలుగా విడిపోయి చర్చలు జరిపి నివేదికలు అందజేశారు. ముగింపు సమావేశానికి డాక్టర్ కేస్కర్ అధ్యక్షత వహించారు. శ్రీ గంగ శరణ్ సిన్హా ముగింపు ప్రసంగం చేశారు. సదస్సు ఏర్పాటుచేసిన శ్రీ వి. సి. రామచారి (కార్య నిర్వాహక కార్యదర్శి) ధన్యవాదాలు అర్పించారు. ఈ సందర్భంలో ప్రత్యేక సంచిక 'అధికార భాషగా తెలుగు' అన్న పేరుతో ఆవిష్కరించబడింది. దానికి సంపాదకులు శ్రీ వి. సి. రామచారి, డాక్టర్ కె. వీరభద్రరావు, డాక్టర్ ఎస్. యాదగిరి రెడ్డి, డాక్టర్ రవికిశోర్ పాండే, ఆచార్య గంటి జోగి సోమయాజి, తిరుమల రామచంద్ర.

శ్రీ రవ్వ శ్రీహరి


సంస్కృతం ప్రత్యేకవర్గానికి సొమ్ము అనే అపవాదుకు శ్రీ రవ్వ శ్రీహరి అపవాదం. 'మీరు ఏ మఠంలో పుట్టారో, ఈ పాటికి గండగిరిలో సాహిత్యగిరిని ఉండేవారు. అయ్యా, ఈ సంస్కృతం అడుసులో దిగబడ్డారు.' అన్నాను. పకపకా నవ్వుతూ అన్నారు ఆయన 'భోజరాజు కాలంలో — కవయామి, వయామి, యామి — అని చెప్పిన అజ్ఞానిమానం కల సన్యాసి కథ మీకు తెలీదూ? నేనూ అలాంటి అజ్ఞానం కలవాణ్ణి. మా ఊరి సమీపంలోనే — అంటే రామన్నపేట తాలూకా వెల్లంకి దగ్గరే — యాదగిరి గుట్ట పాఠశాల. అది నన్ను అక్కున చేర్చింది' ఆపై సీతారాంబాగ్ పాఠశాలలో ఆయన శ్రీమాన్ ఉభయవేదాంత కృష్ణమాచార్యులు, తిరుమల గోపాలరామానుజాచార్యులు గార్ల వద్ద వ్యాకరణ శాస్త్రాన్ని అభ్యసించారు. బి. ఓ. ఎల్. ఎం. ఏ. పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అప్పటినుంచి సంస్కృత కళాశాలలో ప్రారంభమయ్యే సంస్కృత తరగతులలో బోధిస్తున్నారు. వ్యాకరణ వేదాంతాల్లో వ్యాకరణ చరిత్ర వ్రాశారు. సంస్కృత భాషా సమితి పక్షాన సంస్కృతం తరగతులు ఉచితంగా నడుపుతున్నారు. త్రికరణ శుద్ధిగా సంస్కృతానికి తన జీవితాన్ని మీదు కట్టినట్లు ప్రతి మాట, ప్రతి పన్ను, ప్రతి చూపు, ప్రతి సేవ భావముగా వ్యక్తపరిచే యువ పండిత రత్నం శ్రీహరి.

ఉపశ్రుతి:

ఒక భాషావేత్త అన్నగారు విలేకరు ఒకరితో 'ఏమిటండీ, మీరూ అవకాశం కాదనేమి?' అన్నాను. 'అవకాశం కాదు సార్, మాకు కావలసింది వ్యాకరణం కాదు; కావలసింది కర్ణం - చెవి' అన్నారు ఆయన ప్రతి సుదీర్ఘత్వం అభినయిస్తూ. ●



మీరు చెప్పింది నిజమే నమ్మో - మనం జయించాల్సిన ఎవరెస్టులు ఇంకా చాలా ఉన్నాయి.
లంచగొండితనం
పరిపాలనలో వైఫల్యాలు
చిలీలో సంఘటనలు
భయపడకు పరిస్థితులు మరీ అంత దారుణంగా లేవులే
బెదిరింపు
యుద్ధ ఖైదీల విచారణ మానుకోండి - లేదా సమితిలో మీకు ప్రవేశం లేకుండా చేస్తాం
మన నాయకులు మనల్ని మోసం చేస్తారా?
ఢిల్లీలో ఆంధ్ర సమస్యపై చర్చలు
నేనలా అనుకోను వాళ్ళలో వాళ్ళకి ఈర్ష్యలు ఉన్నాయి కదా!



సీరియల్

బలిపక్షులు

ఎస్.ఎస్.ప్రసూన

జరిగిన కథ

రమణమూర్తి, శేఖర్ బాల్య స్నేహితులు. రమణమూర్తి ఒక కంపెనీలో పని చేస్తున్నాడు. శేఖర్ స్టేట్స్‌కి వెళ్ళి భార్య సుమతితో సహా ఇండియాకు వచ్చి రమణమూర్తిని చూడ్డానికి వచ్చాడు. రమణమూర్తి భార్య ఇందిర, సుమతి ఇద్దరూ ప్రాణ స్నేహితులు. శేఖర్‌కి సేకాటపిచ్చి. రమణమూర్తికి అలవాటు చేశాడు. శేఖర్ రిజైన్ చేసి హైదరాబాదు మారడానికి ప్రయత్నాలు చేశాడు. మామగారు పోవడంతో అపూరు బయల్దేరింది ఇందిర పిల్లలతో. తండ్రి రమణ పేరుతో వీలునామా రాయడం చాలమందికి కష్టం కలిగించింది. మిగలిన వ్యవహారాలని లాయర్‌గారికి అప్పగించి వెళ్ళి గిరీష్‌ని తీసుకుని తిరిగి వచ్చాడు రమణ. శేఖర్, సుమతి వెళ్ళిపోయాక ఇందిర ఒంటరిదైపోయింది. రాజారావుని ప్రేమించింది గిరి. ఇందిర ఆమెకి వదిన. వదినతో రాజారావు విషయం చెప్పింది. గిరి విజయ సారథుల వివాహం జరిగి అత్తవారింటికి వెళ్ళింది. తల్లిపేర క్లినిక్ తెరిచాడు విజయసారథి. సారధి త్రాగుడుకు బాగా బానిస అయిపోయాడు. పార్వతి రాసిన ఉత్తరం చదువుకున్నది ఇందిర.

21

ఇందిర పేలంగా నవ్వుకుని శార్వాణి రాసిన కవరు తీసింది. బ్రహ్మశ్రీ అమ్మకు, శ్రీవారుగారికి నమస్కరించి శార్వాణి వ్రాయునది. మీరు క్షేమమని తలుస్తాను. మేము కులాసే— నేను మొన్న పండక్కి వచ్చినప్పుడు మీతో— ముఖ్యమైన విషయం ఒకటి ప్రస్తావించాను. "ఆలోచించి రాస్తాను" అన్నారు. కాని మీ జవాబు కోసం చూసిచూసి విసిగిపోయాము. మీ అల్లుడికి కోపంగూడా— [illegible] మీరు ఇంత నిర్లక్ష్యం చూపటానికి మా ఆర్థికస్థితే కారణంగదా? అయినప్పటికీ కన్నబిడ్డలపట్ల అంతస్థులవారీగా అభిమానం చూపటం పెద్దలకు భావ్యం కాదు. మీ కుమార్తెగా ఆమాత్రం సహాయం కోరే హక్కు నాకు— చేయవలసినబాధ్యత మీకు వున్నాయి. బాధ్యత తలనుండి తప్పించుకోటం పెద్దలు చేయవలసిన పనికాదు. సరి ఇప్పుడు నేను వ్రాసే సంగతి ఏమంటే, మా పెద్దబాబు రవిని ఈఏడు కాలేజీలో చేర్పాలని అనుకుంటున్నాము. మార్కులు తక్కువ రావటంవలన సీటు రాలేదు. వెయ్యిరూపాయలు డొనేషను కడ్తే— సీటు దొరుకుతుందని అంటున్నారు. అది కాక కాలేజీఫీసు— పుస్తకాల నిమిత్తం— కనీసం వింతలేదన్నా మరో వెయ్యి అవుతుంది. మా ఆర్థికస్థితి మీకు తెలీంది కాదు కదా! ఈ విషయాలన్నీ మీకు స్వయంగా చెప్పాను కూడాను. మా స్థితిగతులు ఇలా వున్నా పెద్దబాబును కాలేజీలో చేర్చక తప్పదు. గాబట్టి వాడు కాలేజీలో చేరటానికి మీరిసహాయం చేసినట్లయిన— తరువాత మా తిప్పలు మేం పడతాము. కాబట్టి వారంలోగా రెండువేలకుచెక్కు పంపగలరు, మీరిసహాయం చేయకపోతే సరే— మీ అల్లుడుగారికి నచ్చచెప్పటం నావల్లకాదు. ఇకముందు నేను మీ ఇంటికి వచ్చే మార్గాన్ని— శాశ్వతంగా మూసివేసినవారవుతారు. ఇంతకన్నా వివరంగా వ్రాయనక్కర్లేదు. ఆలోచించి ఏది సబబు అనితోస్తే అలా చేయవలసింది.

వెంకట్రామపేట
6—6—70

ఇట్లు
శార్వాణి.

ఇందిర కోపంతో వుక్రోశం వచ్చినట్లైంది. ఇది ఎప్పుడూ ఇంతే, బెదిరించి పన్ను పెరవేర్చుకుంటుంది. రెండువేలు ఇవ్వకపోతే మరి ఇక్కడకు రాదుట— చూద్దాం. పోనీకినకొద్దీ మరీ నోరెక్కిస్తారు ఇలాటివాళ్ళు. వాళ్ళముందు మొండిగా వుండటమే మందు.

ఇక ఈ దొరగారు ఏమి రాశారో అసలే దుర్యాసుడికి దగ్గిరచుట్టం. కవర్లో కాగితం తీసింది.

విజయపురి
6-6-70

నాన్నగారికి,
గిరి నమస్కారములు.

నేను లోగడ మీతో చెప్పిన విషయం గురించి మీరు జవాబు రాస్తారనుకున్నాను. ఇంతవరకు ఓపిగ్గా ఎదురుచూసి— ఇక నేనే మళ్ళా రాయక తప్పటంలేదు.

ఏదుగు— బొదుగులేని ఈ ఉద్యోగం మానేసి— ఏదన్నా బిజినెస్ చేయాలన్న నా అభిప్రాయాన్ని మీరు తేలిగ్గా కొట్టిపారేసి— పెట్టుబడికి డబ్బులేదని అతకని కారణం చూపారు. ఆ మాత్రం నేను కోరిన మొత్తం, మీవద్ద లేదనడం చాలా హాస్యాస్పదమైన సంగతి. మీమాటలు నమ్మటానికి నేను పాలుతాగే పాపాయినికాదు. లక్షలకొద్దీ విలువైన నేలలాగా ఖరీదుచేస్తుంది. మీ ఇన్సూరెన్సు—పాలసీ ఎందుకంటే [illegible] యని అడిగేహక్కు కొడుకుగా నాకు వున్నదనే అనుకుంటున్నాను. అంతేకాదు మీకు వెలవెలాఅండే ఇంటిఅద్దె ఏమవుతున్నట్లు? తండ్రిగా మీ బాధ్యత మీరు నెరవేర్చనప్పుడు కొడుకుగా నా హక్కుల్ని నేను పరిరక్షించుకోగలను. ఇలా రాయటానికి నేను విచారించటం లేదు. నాలుగురోజుల్లో నేను కత్తు పెట్టి వస్తున్నాను. ఇంటిసంగతి తెస్తారో—

మరోవిధంగా సమకూర్చుతాను. నేను కోరిన మొత్తం సిద్ధపర్చి వుంచవలసింది

ఇక అమ్మ ఆరోగ్యం బాగాలేదని వ్రాశారు. ఈ రోజుల్లో చిన్నవాళ్ళకే ఆరోగ్యాలు సున్న—వృద్ధాప్యం పైబడుతూంటే ఆరోగ్యం తరిగిపోవటం సహజం. అందు కోసం పెద్దగా బాధపడక్కర్లేదు—అయినా అమ్మ ఆరోగ్యాన్ని గురించి డాక్టర్‌తో కన్సల్ట్ చేయాలిగాని — నాకు రాస్తే ప్రయోజనమేమిటి ? ఇక్కడ మీకోడలు ఆరోగ్యం ఏమంతగా బాగా లేదు. పిల్లలు అంతంతమాత్రంగానే వున్నారు. ఒకరికొకరు సహాయం చేయగల పరిస్థితులు కావు—ఇంక రాసేవిషయాలు లేవు—పైన రాసినవిధంగా త్వరలో రాగలము.

ఇట్లు
గిరిధర్—

ఇందిర చెక్కిళ్ళ మీదుగా కన్నీరు జారుతుంటే, వేదనాభరితతో గుండె బరువెక్కి నిలవరించు లేక, దిళ్ళలో మొహం దాచుకుని కుమిలిపో సాగింది.

ఆ రాత్రి ఇందిర వంట ప్రయత్నం జోలికి పోలేదు. రమణే తనకు చాతనయి నట్లు—గుప్పెడు బియ్యం పొంగించి—ఇందిరను బ్రతిమాలి దగ్గరకూచుని తినిపించి తాను కాస్త ఎంగిలిపడి లేచాడు.

రమణచేయి ఇందిర వెన్ను సోదార్పుగా నిమురుతూంటే—మాట మాటకి పూరే కన్నీరు వత్తుకునే శక్తి అయినాలేక—నిరామయంగా—కళ్ళు విప్పుకుని పైకి చూస్తూ పరున్న ఇందిరకు ఆ రాత్రి కంటికి కునుకు కరవై—ఏ తెల్లవారు జామునో మాగన్నుగా కాస్త కళ్ళు మూసుకున్నది.

* * *

భయంకరమైన కీకారణ్యం. గుండెలు ద్రిలిపోయేటట్లు క్రూరమృగాల గర్జనలు వేయిసముద్రాలు ఒక్కపెట్టున విరుచుకు పడుతున్నట్లుగా ప్రళయఘోష — కన్ను పొడుచుకున్నా—కానరాని కటిక చీకటి. ఎటు పోతున్నదో తనకే తెలియని అయోమయ స్థితిలో భయకంపితురాలై పరుగిడుతోంది.

'ఇందూ భయపడకు నేనూ వస్తున్నాను, ఆగూ...ఆగు అంటూ నిలుగెత్తి పిలుస్తున్న రమణపిలుపు ఆమెకు వినపడటంలేదు. క్రూరరాక్షసులెవరో వెంటబడి తరుముతున్నట్లు భయంకరమైన దావానలం ముట్టేస్తున్నట్లు, వణవణ వణికి పోతూ—తడబడే అడుగులతో పరుగిడుతోంది.

కొండలు — కోనలు — వాగులు—నదీ నదాలు అధిగమించింది. ఎదురుదెబ్బలు తగిలి ముళ్ళు విరిగి పాదాలు రక్తసిక్తమై అడుగు ముందుకు వేయనీయటంలేదు. భాగ్యా...



చరితార్థులు

ఎంతో దప్పికొయిన శరీరంలో శక్తి నన్న గిల్లి కయి నేలకు వొరిగిపోతున్నది. గొంతు ఎండి అరిపోయి నాలుక చుట్టుకుపోతూ దప్పిక తీర్చుకునే జలాశయం కొరకు అరాట పడుతోంది. అయినా ఒకింత సేపు నిలబడి మార్గాయాసం తీర్చుకునే అవకాశం లేకుండా ఏదో ప్రేరణమైన శక్తి ముందుకు తరుము తోంది.


'ప్రభూ! భగవాన్, దుస్సహమైన ఈ ప్రయాణం ఇంక చేయలేను. ఎండ దెబ్బలు తిని తిని చివికి వడలిపోయిన ఈ శరీరాన్ని మోయలేను. మనస్సు నిండుకూ పెంచుకున్న మమకారాలు వాడి ముకులై గుండెల్లో దిగిన ఈ బాధకు తాళలేను. ఇంక నాకీ జీవితం వద్దు — కరుణించి నన్ను నీలో విలీనం చేసుకో స్వామీ, సర్వాంతర్యామివైన నిన్ను ఎక్కడని వెతుకను? ఎంత దూరమిలా పరుగులిడను? వాడిపత్తులై రేకులు రాలిపోతున్న ఈ సుమం నీ పసిడిపాదాలకు పూజార్హం కాదని తొలగిపోకు స్వామీ! జనన మరణాలు లేని — నిత్య చైతన్యవంతమైన నా ఆత్మనే నీకు అర్పిస్తున్నాను. నా సమర్పణ నీ పాదాంకితమయ్యేటట్లు అనుగ్రహించు సర్వేశ్వరా జగద్రక్షకా పాహిమాం పాహిమాం.'

అశ్రుసిక్త నయనాలకు దారి కానరావటం లేదు. అయినా వెర్రి ఆశతో ముందుకే పరుగిడి — ఇక శక్తి లేనట్లు ఆగిపోయింది.

ఎట్టఎదుట ఒకసారి అందుకునే మహోన్నతమైన పర్వతరాజం ఆ పర్వత శిఖరాన స్వర్ణ జాబిల్లి హసింపజాలే వెలుగురేకలు తలెత్తి ఆ పర్వతం వేపు తదేకంగా చూస్తున్న ఆమె హృదయంలో — మెరుపులాటి భావం మెరిసి — ఆనంద తరంగాలై అశ్రుత ఝురిలాగా ఎగసి పడింది. పెలమిన హాసరేఖ విరిసింది.

'స్వామీ ఇక్కడున్నావా? ఇంతదూరం పరుగిడి వచ్చింది నీకోసమే నన్ను జాలి అయినా లేకుండా కొండకొనన కొలువుదీరి కులుకుతున్నావా? నేను నిన్ను చేరలేననుకుంటున్నావు కదూ! ఇంతదూరం వచ్చిన దాన్ని— ఈ కాస్తదూరం రాలేనా? మూగ నా శక్తి నిన్ను సాధించి అంగకుని తీరతాను'

కొండ శిఖరాన చూడ్కులు నిగిడ్చి — సాగి పోతున్న పాదాలు బలవంతాన నిలదొక్కుకుంటూ — ముళ్ళపొదలంటుకుని రాసుకుని రక్తం కాలువలు కడుతున్నా సరకు చేయక నెపాలు బిగించి — ప్రబలమైన ప్రయత్నంతో నిట్టనిలువుగా వున్న ఆ పర్వతాన్ని మెల్లిమెల్లిగా ఎక్కసాగింది. ఏ తీగ గుర్తైనా వేసిందో లేదో — మిన్ను విరిగి మీద పడినట్లు భయంకరమైన ధ్వనికి బిగుసుకుపోయి —


సింథాల్
ఇచ్చే వాగ్దానం...
సంపూర్ణ లావణ్య పోషణ
నిత్య నూతన సౌరభం
సార్థక దుర్గంధ నివార్య రక్షణ
...నిలబెట్టుకో కలిగింది సింథాల్ ఒక్కటే
సింథాల్ ఒక్కటే జి-11 కలిగియున్న సబ్బు.
ఈ అద్భుతమైన క్రిమి సంహారక పదార్థము, శరీర
దుర్గంధమును, చర్మ దోషములను కలిగించు
క్రిములను రూపుమాపుతుంది. ఈ విధంగా సింథాల్
మీ లావణ్యమును నిష్కళంకముగా వుంచి,
మిమ్ము రోజంతా తాజాగా వుంచుతుంది.
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL

నిప్పు సముద్రాలేమై మూగబోయేవున్నట్టు — ప్రళయమహోత్పాతోనిచిన ప్రభంజనపు తాకిడికి — పూలతీగలా కంపించిపోయి — ఆపరించను కొనే శక్తి లేక — జరజరా జారిపోయి సర్వత కాలంలో వేలాడిన బాహ్యస్మృతి కోల్పోయింది.

* * *

పూలనెత్తావులు గుమ్మనే పాయి నమీరాల ఆమెను చుట్టివేశాయి.

'కలియుగ ప్రకృతంగా పెంపొందిన ఈ పుణ్యపవిత్ర నామవృత్తి సంచరిస్తూ చరించే తరుణీ నీవెవ్వరు?'

కోయిలలా సొక్కిపోగ వినవచ్చినట్లు కోటికోయిలలు గొంతువిప్పి పాడినట్లు మధుమురళికా నాదంలా — మృదు మధురమైన ఆ స్వరం. ఆమె కర్ణపుటాల్లో అమృత సోనల్ని చిలికి పరవశురాల్ని చేసింది. ఆనంద తుందిలమైన మనస్సు పులకరించగా—

'నేను — నేను నా స్వామి పాదాలను వెతుకుతూ వచ్చిన పాంథురాలిని తల్లీ!!'

'నీ స్వామి ఎవరు అమ్మా?'

'ఈ సర్వజగత్తుకు ఆధారభూతమై — రూప - నామ రహితమైన మహాశక్తి నా స్వామి. ఈ విశ్వప్రకృతి అంతా తానే నిండిన నా స్వామి ఎవరని చెప్పను?'

'ఈ విశాల విశ్వమంతా తానై అయి నిండిన మహాశక్తిని వెతుకుతూ — ఇలా ఒంటరివై నడుగూడదేలా?'

'అరిగి మరిగిపోయిన జీవితంలో - తడబడే గుండెల్లో రగిలేబాధ అశాంతి జ్వాల వన్నిలా రగులెత్తించింది. ఇది నా చేసిన అపరాధమైతే — నా స్వామి నన్ను క్షమించడా?'

ఆమె కన్నులు వర్షరుతువులో నదీనదాలైనాయి.

వెండిమువ్వలు గలగలలాడినట్లు — చిరు హాస ధ్వనికి ఆమె చిత్తరువయింది.

'ఇంతటి బేలవైన నిన్ను నీ స్వామి తప్పక క్షమిస్తాడు, నా వెంట రాగలవా అమ్మా?'

'ఈ దీనురాలిపట్ల ఇంత కరుణామృతాన్ని చిలికే దయామయులు మీరెవరు తండ్రీ?'

'నీలాంటి పాంథుల్ని గమ్యం చేర్చే మార్గదర్శిని.'

'ధన్యురాల్ని.'

ఆ అదృశ్యమైన మృదుహాస్యం అలింది

చరితార్థులు

వగా అంటుకుని ఆమె లేచి, మెల్లమెల్లగా అడుగులు వేయసాగింది. అంత ప్రయత్నించినా కళ్ళు విడివడక— మూసుకునే నడవసాగింది.

ఇప్పుడు ఇదివరకటి మార్గాయాసం లేదు— శరీరం గాలిలో తేలిపోతున్నట్లు— రెక్కలు విప్పుకుని ఎగిరిపోతున్నట్లు అనుభూతి. పసిపాప పాదాలముట్టి మోకాళ్ళ గలగలా పరుగిడుతున్న సెలయేటి చిరుకెరటాలసవ్వడి, జామి, మామిడిచెట్ల పొదరునావన, కదళీతరువుల చల్లనినీడలు— మృదుమధురమైన పక్షుల కిలకిలారావాలు— మలయమారుతపు మత్తుగొలిపే హాయి— మనోహరమైన పరిసరాలు చూడకనే అనుభూతి చెందుతూ మార్గాయాసం లేక ముందుకు నడిచిపోతోంది.

ఇప్పుడామె మనస్సులో అశాంతి మచ్చుకైనా లేదు. పొంగులువారే ఆనంద సమ్మిళితమైన ఉత్సాహంతో వడివడిగా ముందుకు వెళ్తోంది.

సుదూరంలో ఘంటల మంగళధ్వనులు— భక్తుల గోవిందనామస్మరణ— కర్పూరహారతుల గుబాళింపు నాసికాపుటాల్నిసోకి హృదయమంతా భక్తిభావం నింపుకుని— పులకితురాలై, అడుగులు తడబడి— అంతవరకూ ఆమెకు చేయూతనిచ్చినహస్తం వదిలివేయగా— ముందుకు తూలి పడబోయి నిలదొక్కుకున్నది. హఠాత్తుగా కళ్ళువిచ్చుకున్నాయి.

కోటిసూర్యప్రభలు వెలార్చిపోసే మహా కాంతిపుంజాలు. దశదిశలునిండి కళ్ళు మిరుమిట్లు గొలుపుతుంటే— విభ్రాంతిలో— తన్ను తానేమరచి, విస్ఫారిత నయనాలతో రెప్పలల్లార్చి చూడసాగింది!

ఏలా అనంగ సువాసిత సుగంధ సమ్మిళితమైన పరిమళాలు— వనమాలి— పారిజాత— గొజ్జంగి— పవిత్ర కుసుమసౌరభాలు. మహాప్రియమైన మత్తులో ముంచివేస్తున్నాయి.

ఇది ఇంద్రలోకమా? చంద్రలోకమా? సాక్షాత్ వైకుంఠమే కాదుగదా? ఇంత గొప్పకాంతి ఆనందాన్ని చేకూర్చే ఈ స్థలం మహత్యమేమిటి? తానెక్కడ వున్నది? ఎక్కడ? ఎక్కడ. కరుణించి ఈ దీనురాలికి దర్శనమియ్యి స్వామి, శ్రీనివాసా

సాహో కారా, సాహోకారాః

కళ్ళుమూసి — కరాలు మోడ్చి; నత శిరస్కురాలయి ఏకాగ్ర చిత్తంతో స్వామిదర్శన భాగ్యానికై అటువంటి ఆమెలో — మహోద్భుతమైన, పవిత్రతల్పశక్తి జాగృతమై జ్ఞాననేత్రం తెరుచుకున్నట్లు — దివ్యమైన అనుభూతితో — వింతగా పరికించిన ఆమెకు, ఎట్టఎదుట కానవచ్చిన — మహైశ్వర్యకరమైన దృశ్యానికి — అద్భుతమంది. భక్తి భావం అణువణువునా విరబడి పొంగులువారిగా — సంతోష పారవశ్యంలో మేను మరచి, సజలనయనాలతో అనిమిషురాలై వీక్షించసాగింది.

తన ఎదుట వున్న కాంతిపుంజం మెల్ల మెల్లగా విష్ణుమూర్తి ఆకృతి దాల్చింది. ఆ కాంతి వలయం మధ్యలో కోదండపాణియైన జానకీరాముడు కానవచ్చాడు. ఆమె గుండెలయ తప్పినట్లుగా స్పందించసాగింది. ఆమె పార్శ్వపులకిత నేత్రాలకు — మరుక్షణంలో — శంఖ — చక్ర — గదాలంకృతమై — చతుర్భుజాలతో — జగన్నాటక సూత్రధారియైన శేషతల్పశాయి మనోహరమైన రూపం గోచరించి — చకితురాలైంది. అంతలో ఆరూపం అదృశ్యమై — పట్టుపీతాంబరాలతో — పట్టువస్త్రాలతో — వజ్రఖచితమకుట ధారియై శంఖ, చక్ర, నాగాభరణాలంకృతమైన చతుర్భుజాలతో — 'ఈ సకల చరాచర జగత్తును రక్షించే భారం నాదే నన్నట్లు' అభయముద్రదాల్చి, నీలమేఘ శ్యాముడు శ్రీనివాసుడు మహోన్నత రూపంతో ఎట్ట ఎదుట సాక్షాత్కరించేసరికి — ఆమె హృదయస్థితి వర్ణనాతీతం —

తనచుట్టూ కాంతిపుంజం, తన ఎదుట శ్రీనివాసుడు — ఎంతటి మహామహులకూ లభ్యంకాని — ఆ మంగళకర దివ్యరూపాన్ని కనులారా గాంచిన తనెంతటి పుణ్యాత్మురాలు. ఎంత పాపాత్ములైనా — ఒక్కసారి, కళ్ళుమూసి — కరాలు మోడ్చి, నిండు మనస్సుతో పరితప్తులై, 'ఏడుకొండల వెంకటేశ్వరా తండ్రీ నీదే భారం మా బాధల్ని బాపుస్వామి' అని మనసారా వేడుకొంటే చాలు. వారి పాపాల్ని పటాపంచలుచేసి, పునీతం చేసుకునే కరుణామూర్తివి — నీ దయకు పాత్రురాల్ని అయిన నేను ధన్యురాల్ని స్వామీ, ధన్యోస్మి ధన్యోస్మి అంటూ మోడ్పుకన్నులతో — రెండు చేతులు శిరస్సు వంచి నమస్కరించి — తన సర్వశక్తులు స్వామికే అర్పణ చేస్తున్నట్లు — తన పాపాలన్నిటికీ ప్రక్షాళనం గావించుకున్నట్లు — యోగ యోగీంద్రులకయినా లభ్యంకాని ఆ మృదుపాద కమలాలముందు సాష్టాంగపడి తన కన్నీటి జలధారలతో పాదాభిషేకం చేస్తోంది. ఆమె పెదాలు అస్పష్టమైన ధ్వనితో మెల్లగా కదులుతున్నాయి.

శ్రీ సీతారామం - రామం —

శ్రీ రామం శరణం మమ

భవచరణం మమదేహి —

భవభంజనం శరణం మమ

శ్రీ తజనమందారం

శ్రీనివాసం శరణం మమ

శ్రీ తజన రక్షక

శ్రీనివాస నమోస్తుతే...

(ఇంకా వుంది)

ఎట్టి స్త్రీ లక్ష్మీ సమానురాలు ??

ధర్మపథం



ఓబులేసు వెంకట రమణయ్య

గృహాన్ని సర్వాంగంచేది గృహిణి — ఆమె కొన్ని ఉత్తమగుణాలు కలిగి ఉండాలి. వాటినిగూర్చి ఇలా చెప్పబడింది.

'అనుకూలా సదా హృష్టా

దక్షా సాధ్వీ ప్రజావతీ,

ఏభిరేవ గుణైర్యుక్తా

శ్రీరేవ స్త్రీ న సంశయః'

గృహిణి యెప్పుడూ భర్తకు అనుకూలంగా ఉండవలెననే కాని వ్యతిరేకంగా ఉండకూడదు. భార్య అనుకూలంగా ప్రవర్తిస్తే జీవితం స్వర్గతుల్యమనీ, వ్యతిరేకంగా ప్రవర్తిస్తే నరకతుల్యమని

'అనుకూల్యం కళత్రస్య

స్వర్గో భవతి నిశ్చయః

ప్రాతికూల్యం కళత్రస్య

నరకో నాత్ర సంశయః'

అనే శ్లోకం తెలియజేస్తూనే ఉన్నది. సంసారం నడిపే గృహిణులకు ఉండవలసిన అయిదు గుణాల్లో ఇదే ముఖ్యమైనది.

రెండవ గుణం — ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడం. భర్త ఇంటికి వచ్చేసరికి చిడిముడిపాటు లేకుండా ముఖం కలకల లాడుతూ ఉండాలి. ఎట్టి పరిస్థితిలోనూ సంతోషాన్నే ప్రకటించాలి. అట్టి గృహిణిని చూడగానే భర్త పనిపాటులమూలంగా తానుపడిన శ్రమను అంతటినీ మరచిపోగలడు.

మూడవగుణం — సామర్థ్యం — నేర్పు. గృహనిర్వహణంలోనూ, వంటవార్పులలోనూ నేర్పు చూపించి అందరికీ తృప్తిని కలుగ జేయాలి. నేర్పు అనేది మొదట లేకపోయినా — పెద్దల శిక్షణవల్ల తప్పక కలుగుతుంది. అయితే దానిలో ఆసక్తి ఉండాలి. అది లేనిదే ఏ పనీ జరగదు.

నాల్గవది — మంచితనం. దౌర్జన్యం, దుష్టస్వభావం ప్రదర్శించి 'గయ్యాళి' అని పలుగురూ అనే రీతిని ప్రవర్తించకూడదు. అందరి మెప్పును సంపాదించడానికి సాధ్విగా ఉండడం ఎంతో అవసరం.

ఐదవ గుణం — సంతానవతిగా ఉండడం, గృహం — సంసారం అంటే — భార్యాభర్తలు ఇద్దరుమాత్రం ఉండడం కాదు. సంతానం ఉన్నప్పుడే ఆమె గృహిణి అవుతుంది. బిడ్డలు లేకుంటే 'గొడ్రాలు' అనే పేరు వస్తుంది. గృహానికి శోభ ఉండదు. మొదట తోచకపోయినా — బిడ్డలు లేని లోపం తర్వాత తప్పక తెలుస్తుంది.

ఈ విధంగా అయిదు ఉత్తమగుణాలు ఉన్నప్పుడు మహిళ సాధారణమైన స్త్రీ అనిపించుకోదు. నిజంగా ఆమె లక్ష్మీదేవితో సమానురాలు! సమానురాలేమిటి? ఆమె లక్ష్మీదేవియే అని కూడా చెప్పవచ్చును. ●

సిమీ బ్యూటీ బులెటిన్

లేక

అందానికి చిట్కాలు

అందాల తార సిమీ అందానికి, ఫాషన్‌కి తగిన చిట్కాలు తెలుపుతుంది. వ్యక్తిగతమయిన ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వలేనని తెలుపటానికి ఆమె చింతిస్తోంది! సాధారణంగా అందరికీ ఉపయోగంగా ఉండే ప్రశ్నలనే 'SIMI'S BEAUTY BULLETIN, Post Bag No. 7117, BOMBAY 400014 కి పంపవచ్చు.

ప్ర: నేను చాలా పొట్టి, నా ఎత్తు 4 అడుగుల 10 అంగుళాలు మాత్రం. పొడవు పెరగాలంటే ఏం చెయ్యాలి?

జ: రోజూ 'పులప్స్' తీస్తూ వుండండి. బార్ని గట్టిగా పట్టుకొని రోజూ ఉదయాన్నే 'పులప్స్' తీస్తూవుంటే కొంతగుణం కనిపిస్తుంది. కాని, మీ వయస్సు 15 కి దాటితే ఇలాంటి ప్రయోజనం వుండదు. 'ఎలివేటర్ షూస్' వాడితే మీరు రెండు అంగుళాలు అదనంగా ఎత్తుగా కనిపిస్తారు. ఇలాంటి బూట్లు కావాలంటే వివరాలకి ప్రోటాక్ సేల్స్ ఇంక్; నితిన్‌మేన్షన్, 3వ ఫ్లోర్, 203-డా. డి. ఎన్. రోడ్, బొంబాయి-1కి రాయండి.

ప్ర: గత రెండుఏళ్ళుగా నా వెంట్రుకలు రాలిపోతున్నాయి. మరికొన్ని రాగి వెంట్రుకలు అయిపోతున్నట్టు ఈమధ్యనే పసిగట్టాను. ఏం చెయ్యమంటారు?

జ: మీరు బొత్తిగా నూనె వాడనట్టుగా కనిపిస్తున్నది. వెంట్రుకలు బాగా పొడారిపోయినప్పుడే ఈ రంగుకి మారడం కద్దు. అందుచేత, రోజూ ఆల్మండ్ ఆయిల్‌ని వెంట్రుకలకి బాగా పట్టించండి. వెంట్రుకలకి నూనెపట్టించడం మీకు ఇష్టంలేకపోయినా— వెంట్రుకలకి నూనె అనేది అవసరమని—దానిని పూర్తిగా కడిగి వెయ్యకూడదని గ్రహించండి. తలస్నానం చేసేపుడు ఈ జాగ్రత్త తీసుకోండి. ఒక నెల ఇలాచేస్తే మీ వెంట్రుకలు ఎప్పటి రంగు వచ్చేస్తుంది. తర్వాత వారానికోసారి నూనె మర్దనాచేస్తే చాలు.

ప్ర: రోజూ రెండుసార్లు స్నానంచేసినా ఎక్కువగా చెమటపట్టి చెడువాసన వస్తున్నది. ఇబ్బందిగా వుంది. ఏం చెయ్యాలో సలహా ఇస్తారా?

జ: స్నానంచేశాక వాసన ద్రవ్యాలని ఉపయోగించండి: మీ చంకలలో స్నానానికి ముందు టాల్కమ్ పౌడర్‌ని దట్టంగా పట్టించండి. ఇలా రోజూ రెండుసార్లు చెయ్యండి. టెరిలీన్‌లాంటి గుడ్డలకంటే కాటన్ గుడ్డలు శ్రేష్ఠం. బాగా బిగుతుగా బట్టలని వేసుకోవద్దు.

ప్ర: నా చేతులు మగవాళ్ళచేతుల్లా, వేళ్ళు బలిష్టంగా వుంటాయి. చూడ్డానికి అసహ్యం వేస్తుంది వాటిని అందంగా మలచాలంటే ఏంచెయ్యాలి?

జ: దురదృష్టవశాత్తూ వాటిని మార్చే సాధనం ఏమీలేదు. చేతులు, వేళ్ళు వాటి ఎముకల నిర్మాణాన్నిబట్టి వుంటాయి. రోజూ రాత్రుళ్ళు క్రీమ్‌తోగాని, ఆయిల్‌తోగాని మర్దనా చెయ్యండి, కొంత మెత్తబడతాయి. వెంట్రుకలు వుండివుంటే వాక్స్‌చేసి తీసివెయ్యండి. గోళ్ళు పొడవుగా పెంచండి. మంచిరంగు వెయ్యండి. ఇప్పుడు చూడండి, భలే చూడముచ్చటగా వుంటాయి.

ప్ర: నా కనుబొమలు మరీ దట్టంగా వుంటాయి ముక్కుతో కలిసిపోయేలా, మీ కనుబొమల్లా బాగా వుంచుకోవాలంటే ఏం చెయ్యాలి?

జ: కనుబొమలని షేప్ చెయ్యడానికి హెయిర్ రిమూవర్ ఎప్పుడూ ఉపయోగించకూడదు. మీకు మీరుగా ఏమీ చెయ్యవద్దు. మొట్టమొదటిసారిగా కనుబొమలని సరిచేసుకోదలచుకున్నారు గనక, బ్యూటీషియన్‌దగ్గరికి వెళ్తేనే మంచిది. వాళ్ళు ఎలా చేస్తారో చూసి తర్వాత మీరు స్వంతంగా చేసుకోవచ్చు. కనుబొమలు బాగాలేవని పూర్తిగా షేవ్ చేసుకుని, ఐబ్రో పెన్సిల్‌తో కనుబొమలుగా దిద్దుకోవడం కొందరికి అలవాటు. ఇలా చెయ్యవద్దు. కృత్రిమంగాను అసహ్యంగాను కనిపిస్తుంది. ఎక్కువగావున్న వెంట్రుకలని లాగివేస్తేనే మంచిది.

ప్ర: మధ్యాహ్నంపూట మత్తుగా ఉంటుంది. నిద్ర అలవాటైపోతున్నది. పోగొట్టుకోవడం ఎలా?

జ: ఇందులో తప్పేముంది? మధ్యాహ్నం విశ్రమించడం అనేది చాలామంచి అలవాటు. ఫ్రెష్‌గా వుంటుంది నిద్రలేచాక సత్తువగా, ఉత్సాహంగాను వుంటుంది. మీకు నిద్రపోయేంత సమయం వుంటే నిద్రపోవడమే చాలా మంచిది.

డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె. సత్యనారాయణ, నేలకొండపల్లి (ఖమ్మం).

నా వయస్సు 25 సం. లు. 7 సం. క్రితం 'ప్లూరసీ' వచ్చింది. సం.న కొకసారి 'చెకప్' చేయించుకొంటున్నాను. చాలా బలహీనంగా వున్నది. 'ప్లూరసీ' అంటు వ్యాధా? వ్యాయామము చేయవచ్చునా?

* 'ప్లూరసీ' అంటే వూపిరి తిత్తుల మీద కప్పబడివున్న పొర వాయటం. ఈ రోగం మూడు రకాలుగా వుండవచ్చును — పొడిగా వుండేరకం, ఈ పొరలమధ్య ద్రవం చేరటం (ఎఫ్యూషన్), ఈ పొరల మధ్య చీము చేరటం (ఎంపయీమా) అనేవి.

ఈ రోగం, వూపిరితిత్తుల లోపల, సూక్ష్మక్రిములు చేరినప్పుడు, టి. బి. వున్నప్పుడు, ఛాతీను — జీర్ణకోశమును వేరు చేయుడయాఫ్రమ్ క్రింద చీము చేరినప్పుడు వూపిరితిత్తులు నెత్తుర్లేమి లేక కాన్సర్‌తో చెడిపోయినప్పుడు వస్తుంది.

ఈ రోగం స్వతహాగా అంటువ్యాధి కాదు. ఈ రోగ కారణములైన సూక్ష్మక్రిములు ఇతరులలో ప్రవేశించవచ్చును. అయినా ఈ రోగమే రానవసరం లేదు.

పూర్తిగా నయమయిన తర్వాత మామూలుగా వ్యాయామం చేయవచ్చును.

కె. ఎల్. హెచ్., మిర్యాలగూడెం.

వాకు 25 సం.ల వయస్సు. వివాహమై 4 సం.లు అయినది. ఇంతవరకూ మాకు సంతానము లేదు. భార్యాభర్తలలో ఏటువంటి లోపము లేదు.

* — లోపము లేదని మీరనుకోవటం పొరపాటు. మీరిద్దరూ వైద్యపరీక్ష చేయించుకోవాలి. ముందర మీరు పరీక్ష చేయించుకొని — 'సెమెన్ అనాలిస్' లో ఏ లోపం లేదంటే మీ శ్రీమతికి పరీక్ష చేయించండి. ఆమెకు 'డి' అండ్ 'సి' 'ట్యూబ్ టెస్టింగ్' మొదలయిన పరీక్షలు కఠినమైనవి గనుక ముందుగా మీరు పరీక్ష చేయించుకొనటం అవసరం.

టి. సి వెంకటప్ప, మదనపల్లి

నా కూతురు వయస్సు 24 సం.లు. వివాహమై 3 సం.లు అయినది. మనిషి ఆరోగ్యంగానే ఉంటుంది. ఇప్పటికి రెండు సార్లుగా రెండవ నెల గర్భిణిగా వుండగా రక్తస్రావం మొదలయి మూడవ నెలలో 'అబార్షన్' జరుగుతున్నది. ఇలా జరగటానికి కారణం, నివారణ ఏమిటి?

* ప్రతిసారీ 3 వ నెలలో గర్భస్రావం జరగటం—పరీక్షించ తగినదే! మీ అమ్మాయికి, అల్లుడికి—నెత్తురు పరీక్ష (వి. డి. ఆర్. ఎల్) చేయించాలి. తర్వాత లేడీ డాక్టరు వద్ద మీ అమ్మాయిని చూపించితే, నెత్తురులో దోషం లేనప్పుడు వారు తగిన సలహా చెపుతారు.

గర్భం నిలవటానికి, నెత్తురులో దోషం లేనప్పుడు, 'ప్రొజెస్టిరాన్' ఇంజక్షన్లు వాడతారు. గర్భాశయం మరీ చిన్నదిగా ఉంటే కూడా ఇలా జరుగుతుంది. ఏది ఏమైనా, ఇది ప్రత్యక్షంగా లేడీ డాక్టర్లు నిర్ణయించాల్సిన విషయం.

కె. వి. సుబ్బారావు, గోపాలపురం

నాకు ఒక పుప్పి పన్ను ఉన్నది. ప్రతి రోజూ పోటు వస్తున్నది. దీనికి ఏం చేయాలి?

* పిప్పి పన్ను ఉన్నప్పుడు, ఏర్పడిన ఖాళీ స్థలాన్ని, సిమెంట్ చేయాలి (ఫిల్లింగ్) మరీ పుచ్చిపోయినప్పుడు, దంతమును తీసివేయటం శ్రేయస్కరము.

నెప్పి, వాపు ఉన్నప్పుడు, ఆస్పిరిన్, సల్ఫా మందులు వాడాలి.

కె. జనార్ధనరావు, కొండాపురం

మా తమ్ముని వయస్సు—15 సం.లు. రెండు సం.ల నుంచి వాడికి చెవులో చీము కారుతున్నది. ఎన్నో మందులు వాడాము.

* చాలా రోజులుగా చెవులో చీము కారటాన్ని 'క్రానిక్ సప్యురేటివ్ ఆటైటిస్ మీడియా' అంటారు.

ఇలా రావటానికి చెవులలో సూక్ష్మక్రిములు చేరటం ముఖ్యం. ఈ క్రిములు చెవుల వెనుక భాగంలో ఉన్న ఎముకకు ప్రాకి, నిరంతరంగా చీము రావచ్చును.

ఈ క్రిములు చేరటానికి, మన పాత అలవాట్లే కొంతవరకు దోహదం చేస్తాయి. చెవులు—ఏదో మిషన్ అయినట్లు నూనె వేయటం (ముఖ్యంగా తల స్నానం చేసేటప్పుడు) చెవి నెప్పి వచ్చినప్పుడు, లేక మామూలుగా — అలవాటుగా పుల్లతో చెవి కెలకటం ఈ క్రిములను చెవులలోకి చేరవేస్తాయి.

ఇలా ఉన్నవారికి చెవులలోని చీమును పరీక్షించి, క్రిములను కనుగొని వాటికి తగిన 'యాంటీ బయాటిక్'లను చెవుల్లోనూ, నోటిగుండాను వాడాలి.

కమలాదేవి, కొత్తపేట

మేనమామను వివాహం చేసుకొంటే వారికి కలిగే సంతానం బ్రతకరనీ, బ్రతికినా అంగవైకల్యము సంభవించుననీ అంటారు— నిజమేనా?

* మేనమామను వివాహం చేసుకొన్నంత మాత్రాన, పిల్లలు చనిపోతారన్నది నిజం కాదు. కొన్ని వ్యాధులు, ముఖ్యంగా నెత్తురు లోపాలు, ఎముకలకి సంబంధించిన రోగాలు, డయాబెటిస్ మున్నగునవి, వంశపారంపర్యంగా రావటానికి అవకాశము వున్నది. అంత మాత్రాన అందరికీ వస్తుందని నిర్ధారణ లేదు.



అప్పుడే తెల్లవారిందే!
ఇవేళ తారీకెంత చెప్మా!

అబ్బా ఇంకా 11 రోజులుందే జీతాలు రావడానికి, ఎలా గడపాలి, టూత్‌పేస్ట్ లేదు, ఎలా ?

రూమ్మేటు తొందరగా ఫ్యాక్టరీకి పోతే బావుండు.

అతను వెళ్ళేవరకు నిద్రిస్తున్నట్లు నటన.

పోయిం తరువాత, అతని టూత్‌పేస్ట్ అపహరణ.

"వసంత"

ఆకలవుతుంది, రాత్రి కూడా సరిగ్గా భోంచేయలేదు. సాంబారులో ఉప్పెక్కువ వేశాడు వెధవ. ఎక్కువ తినలేరనో ఏమో!

అందులో బాయిల్డు రైస్, కడుపునొప్పి వచ్చినట్లయింది. అందుకనే కొంచెం తిన్నా.

ఆకలవుతుంది యిప్పడెలా ?

జేబులో చిల్లర మొత్తం 90 పైస లుంది.

జీతా లింకా 11 రోజుల పైనే,

ఓహో ఈ వేళ సోమవారం కదూ !

హిస్టరీ, పొలిటిక్స్ బుక్స్ తీసికెళ్లి రూబీ కివ్వాలి. పాపం, పూర్‌గళ్ , పుస్తకాల్లేకుండానే బి. ఏ. చేస్తుంది. రూమ్‌నుండి వాళ్ల హాస్టల్‌కి 70 పైసలు ఛార్జీ అవుతుందే, ఎలా ?

సరే ఏమైతే అయ్యింది, ముందు ప్రస్తుతం ఆకలి. క్రింద, నాయర్ టీ బంకులో, రెండు సాల్ట్ బిస్కట్లు, ఒక సింగిల్ టీ మొత్తం 20 పైసలు.

నిన్న మిగిలి, ప్యాంట్‌లో నలిగిన పనమా సిగరెట్.

అబ్బా సమస్య తీరింది, కొంచెం.

డ్రెస్ చేసుకుని, వర్క్‌షాప్ ప్రవేశం.

గురుద్యోగులకు నమస్కారాలు పెడ్తూ,

చిరుద్యోగులనుండి స్వీకరిస్తూ.

అబ్బా! అప్పడే పని ప్రారంభం.

రణగొణ ధ్వని.

పూర్వజన్మలో అతి ఘోరమైన పాపం చేసుండాలి.

చెవులు బద్దలైపోతున్నాయి.

8—30, 'సార్! కాఫీ త్రాగరా ?'

బాగా తెలిసిన ఓ చిరుద్యోగి ఆఫర్,

'అబ్బే, ఒంట్లో బాగోలేదు.' చిన్నపైజా అబద్ధం,

10-30, అబ్బా! అప్పడే ఆకలవుతుందే !

ఎలా? వాడేమో, (అంటే పెరియస్వామి) 11—30 దాక భోజనం పెట్టడే?

'సరే, ఏం చెయ్యాలి, 11—30 వరకు వా పళ్ళరసం నేనే త్రాగాలి. ఇప్పడే వెళితే, చీప్‌గా ఉంటుంది.

11–45 కి పెరియస్వామి మెస్సులో.

'సార్ ! అమ్లెట్ వెయ్యమంటారా ? లేక కోడి కూర తీసుకురమ్మంటారా ?'

'అబ్బే ఏం వద్దు.'

'తినండి సార్, ఈ వేళ బాగున్నాయి.' (వేశ్య ప్రవృత్తి).

సాయంకాలం. 4—30 గం. కు గాని ట్రైన్ లేదు.

స్టేషన్ లాడ్జిమండి, 1 మైలుదూరం.

అక్కడ బండి ఎక్కితే, వెళ్ళవలసిన దూరంలో నగం దూరం పోవచ్చు.

అక్కడనుండి బస్సెక్కితే 15 పైసలే, బాగానే వుంది మంచి ఐడియా.

మరి బండి టిక్కెట్టో.

ఆ ఫర్వాలేదు, రైల్వే సేవకుడినేగా.

మధ్యాహ్నం, రెండోపూట ఎగ్గొట్టాలి.

3—30 వరకు నిద్ర,

వెధవది చాపలోకూడా నల్లులే,

గాలి, వెలుతురు అనేవి నోచుకోలేదు.

3—40 స్నానం చేసి, రూమ్మేటు కొబ్బరినూనె రాసి, నున్నగా దువ్వి, డ్రెస్ చేసుకునేసరికి, 4—10.

అబ్బా అప్పడే, 4—10, అయ్యిందే.

వాచ్ లేకపోతే, ఇంతే గొడవ,

అడ్డమైనవాడిని, 'మణి ఎన్న సార్ ?' అని అడగాలి.

వచ్చే నెల తప్పక కొనాలి.

ఆ! ఆ, బ్రతుక్కి కొంటం కూడాను.

డ్రెస్ మాత్రం, ఫస్ట్‌క్లాస్.

అతి ప్రియమైందీను, అఫ్‌కోర్స్, టెరిలీన్ చొక్కా, రాజాగాడి ప్రెజెంటేషన్ అనబడే ధర్మం.

అరెరె, అప్పడే, 4—25 అయ్యిందే.

అబ్బే బండి అందదు.

ఫర్వాలేదు, నెక్స్ట ట్రైన్ 5—30, సైన్‌బోర్డు.

అప్పటివరకు, ప్లాట్‌ఫారమ్ సర్వే చెయ్యొచ్చు.

ట్రైన్ వచ్చేసింది.

అబ్బా ఇంత రష్‌గా ఉందేం ?

కాలు మోపేంత స్థలం. ఫుట్‌బోర్డులో, రాడ్ దొరికింది ఫర్లేదు.

గాలికి తల చెరిగిపోతుందేమో !

వెళ్ళవలసిన స్టేషన్ వచ్చేసింది.

స్వంత యిల్లు అయినట్టుగా ఠీవిగా బైటికి నడక.

బస్సులో, పదునంజి పైసా టిక్కెట్టు. (పదిహేను పైసాలు).

యూనివర్సిటీ వచ్చేసింది.

అరమైలేగా, బీచ్‌గాలుల్ని పీల్చుకొంటూ, హాయిగా నడక.

ఒక సిగరెట్టు ఉంటే బావుండు.

అబ్బే! సిగరెట్టు 8 పైసలు.

అబ్బే లాభం లేదు, కోరికని వాయిదా వేసుకోవాలి.

ఛార్జీకి తక్కువైతే ? మళ్ళీ నడక తప్పదు.

వద్దు, సిగరెట్ లేకుంటే ఏం ఫరవాలేదు. పై పెచ్చు ఆరోగ్యం.

గేటు దగ్గరే, రూబీ వెయిట్ చేస్తుంది.

కళ్ళలో మెరుపు. సిగ్గు.

'అటువేపు నడుద్దామా ?'

బీచ్‌లో, టీ బండి.

'ఏమైనా కావాలా ? బిస్కట్లు, టీ ?' (డాంభీకం).

'అబ్బే ఏం వద్దు.' రూబీ మొహమాటం.

పైసా ఖర్చు లేకుండా గుడ్‌విల్ సంపాదించటం.

'ఏమైనా హెల్ప్, ఫైనాన్షియల్ గాని లేక అదర్ వైజ్, నన్ను అడిగేందుకు సందేహించకండి.'

(ఆ పిల్ల బహు సిగ్గుపరురాలు, అడగదు).

'అబ్బే వద్దండి. ఏమవసరంలేదు.'

ట్రైయింగ్ టు క్రియేట్ హై యింప్రషన్.

'మళ్ళీ ఎప్పడొస్తారు?' ఆశగా అడగటం.

'ఆదివార మొస్తాను.'

'శెలవ్, గుడ్‌బై.'

వో టీ త్రాగితే బావుండు.

ఫర్లేదు, 50 పైసలు బిళ్ళ + 5 పైసలు.

ఉన్నాయిగా!

ఇటు పైకి నడిచి బస్‌స్టాప్ దగ్గరకెళ్తే, అక్కడో చిన్న టీ బంకు ఉండాలి.

ఫర్లేదు, ఉంది, ఛా ప్లాట్‌ఫారం టీ, పోనీలెదు , ఎవరు చూడొచ్చారు.

జనతా టీ స్టాల్,

'ఒరు సింగిల్ టీ కుడప్పా!' (ఒక సింగిల్ టీ ఇవ్వవయ్యా),

కాకతాళీయంగా, జేబులో చెయ్యి,

షాక్, 50 పైసలు కన్పించదేం ?

రెండు జేబులు, బ్యాక్ ప్యాకెట్టు,

అబ్బే లేదేం, 5 పైసలుంది.

వెంటనే, 'టీ వేండాం,' (టీ వద్దు).
దూరంగా వచ్చి.
అబ్బా ఎంత వెతికినా కన్పించదేం ?
వో దేవా! యిప్పుడేనా ఈ శోధనలన్నీ.
పెద్ద ఇడియట్ని.
ఉన్న డబ్బులే అంత మాత్రం.
అందులోనే, అశ్రద్ధ. అజాగ్రత్త.
రియల్ ఇడియట్ని.
అయ్యో! ఎలా, ఇక్కడనుండి సెంట్రల్ వరకు నడవాలే.
అక్కడైనా, బండి ఉంటుందో ఉండదో?
ఎలా, చూసి చూసి యిప్పుడే పోవాలా ?
ఇంకేముంది, చూసేందుకు.
కాళ్ళకు బుద్ధి చెప్పాలి.
షార్ట్ కట్ ఏమైనా ఉందేమో ?
అబ్బే ఎంత షార్ట్కట్టు అయినా 3 మైళ్ళకు పైనే.
అయినా ఏం చెయ్యాలి, తప్పదు.
స్టార్ట్ మార్చింగ్,
లెఫ్ట్, రైట్, లెఫ్ట్రైట్.
కాలేజీ విద్యార్థినులు.
సీతాకోక చిలకల్లా,
ఎంత అందంగా ఉన్నారు.
అబ్బా వాళ్ళ ముఖాల్లో ఎంత ఆనందం, సంతోషం,
ఎక్కడిదో ? ఎందుకో ?
ప్చ్ ప్చ్, నేను కాలేజీ చదివే రోజుల్లో

చిరుద్యోగి ...

యింతకన్నా ఆనందంగా సంతోషంగా ఉండే వాడినేమో ?
తెలీదు, ఎవ్వరినైనా అడిగి తెలుసుకోవాలి.
నే కూడా వాళ్ళలో ఒకడినైతే,
ఇఫ్ ఐ వర్ టు బి వన్ లైక్ దెమ్ ?
అందుకే కాబోలు
ఇఫ్ ఐ వర్ ఎ చైల్డ్ ఎగైన్.
ఎవరన్నారు ? కీట్స్ బ్రౌనింగ్గా ?
ఎవరోలే, బ్రౌనింగో లేక రెడ్డింగో.
అవును. వచ్చే నెల ఖర్చులు జీతంపైగానే ఉన్నాయే ?
ఎలా ?
యింటికి పంపకపోతే ఎలాగోలాగు సర్దుకోవచ్చు,
అబ్బే అదేం కుదర్దు.
మెట్రిక్ ఫెయిల్ అయిన చెల్లెలు,
రిటైర్ అయిన ఫాదర్.
బట్టలులేని చిన్నచెల్లెలు,
దైన్యం మూర్తీభవించిన మదర్,
సినిమాలోలా మనః పథకంలో.
మరి ఎలా ?
ఏమైనా, యింటికి పంపేది మాత్రం ఆపకూడదు.
మరి ?

పోని ఒక్క పూట భోజనం,
వో పూట టీ బన్ను తింటే ?
ఐడియా బాగనే ఉంది.
చూడాలి.
అబ్బా ఆలోచిస్తూనే, సెంట్రల్ వచ్చేసానే ?
'నెక్స్ట్ ట్రైన్ — ఎత్తినై మణిక్కూ సార్.'
(నెక్స్ట్ ట్రైన్ ఎన్ని గంటలకు).
'తెరియాదప్పా,' (తెలియదయ్యా).
వీడినడిగేదేవిటి,
బోర్డులో, 9—45 గం.కు.
అబ్బా, ఇంకా 3 గం.ల సేపే.
ఆ ఫర్వాలెద్దు, యిప్పుడే వెళ్ళి చేసేదేముంది.
కాసేపు సెంట్రల్లో కలర్స్ చూడొచ్చు.
బొంబాయి పోయేదో, కేరళా పోయేదో,
అబ్బ జనం,
ఎక్కడికో యింత హడావిడి పరుగు.
అబ్బా! ఎంత అందంగా ఉందీవిడ.
అచ్చు మాలాసిన్హాలా ఉందే.
వాడెవడు, మొగుడు కాని కాదు కదా!
అబ్బ, వాడి బట్టతల ఎంచక్కా మెరుస్తుందో.
అదేవిటి, వాడలా ఆమె ప్రక్క కూర్చుంటున్నాడు.
అదేవిటి, బుజం మీద చెయ్యేసి మాట్లాడుతున్నాడు.
కాకి ముక్కుకు దొండ పండు అంటారే అట్లా వుంది.
అందుకనే కాబోలు 'మ్యారేజెస్ ఆర్ మేడ్యిన్ హెవెన్' అంటారు.
'అమ్మా తొందరగా రావే, సీటు పోతుంది.
వో తెలుగు కంఠం, మెయిల్లో.
ప్లాట్ఫారం మీద న్యూస్ వెండర్ని, అడిగే తెలుగు కంఠం, దానికి అరవ జవాబు.
బండి బయలుదేరేముందు ఇంగ్లీషు అరవ భాషల్లో ప్రకటనలు.
అంతా హడావిడి, ఎప్పటికప్పుడు ఈ హడావిడి, అంతులేని, ఈ హడావిడి,
ప్లాట్ఫారం మీద అమ్మే, కాఫీ, టీల కేకలు.
మెయిల్ బయలుదేరింది.
ఆఖరి నిమిషాల్లో వచ్చే ప్రయాణీకుల పరుగులు.

వాన వొచ్చి వెలసినట్లుయింది.

ప్రక్కన యింకో మెయిల్, బెంగుళూరిది కాబోలు.

సరే, కాళ్ళు నొస్తున్నాయి.

2 వ నెంబర్ ప్లాట్‌ఫారంమీద, కోయంబత్తూరు ప్యాసింజర్ వస్తుంది.

అక్కడే వో బెంచీమీద తూలబడి, రూబీ గురించి,

నవ్వినప్పుడు సొట్టపడే ఆమె బుగ్గల గురించి.

ఎలా అవుతుందో, ఆమె మామవాళ్ళు మాత్రం, ఇంకా చదివించా లంటున్నారట,

మరి యం.ఎ. చదివితే,

నా కందుతుందో, లేదో.

పోన్లే, నా కందకపోతేనేం, పై చదువులు చదివి, పైకొచ్చి సుఖపడుతుంది.

ఇంతలో, కోయంబత్తూరు ప్యాసింజర్, యింకా 5 నిముషాలలో బయలుదేరును.

అరవం, యింగ్లీషు భాషల్లో ప్రకటనలు.

ఆఖరి పెట్టెలో ఖాళీ దొరికింది.

ఆహ! అదృష్టం, ఎదురుగా వో మళయాళీ కుటుంబం.

అక్కా, చెల్లెళ్ళో, అమ్మా, కూతుళ్ళో?

ఆ, ఎవరైతే నాకేంలే.

చక్కగా ఉందే, ఆ పిల్ల.

అదేవిటి, అలా చూస్తుంది నా వైపు.

నా వైపేనా, లేక నా వెనుక ఎవరైనా ఉన్నారో ?

ఆ ఫర్వాలేదు, నా వైపే,

బేసిన్‌బ్రిడ్జి వచ్చేసింది.

యింకో, 5 నిమిషాల్లో వస్తుంది చేరవలసిన గమ్యం.

తప్పదు, మళయాళీ సుందరి.

ఎవరికివారే, ఈ లోకం.

మళ్ళీ ఎప్పుడైనా, యెక్కడైనా, ఎలానైనా కలుసుకోగలిగితే, మళ్ళీ సాగిద్దాం, ఈ ప్రేమాయణం, ఈ కనుల సంభాషణ.

వచ్చేసింది గమ్యం.

దిగాలి, తప్పదు.

దిగేవాళ్ళని దిగనీయకుండా, ఎక్కేవాళ్ళ హడావిడి.

ఎలాగో, సందు చేసుకుని దిగేశాను.

బండి బయలుదేరుతుంది.

ఆ పిల్ల పెద్ద కన్నుల్లో చిన్న నిరాశ.

కంపార్టుమెంటు నన్ను దాటేంది.

అదేవిటి, చెయ్యి ఊపుతుంది.

ఫర్వాలేదు, నాకంటే తనే నయం.

బండి టెయిల్ లాంపు, దూరంలో ఎర్రని చుక్కలా.

గేటు దగ్గర, చేయి చాపిన టీ. సి.

అతన్ని గమనించకుండానే, తీవిగా బయటికి నడవడం.

పదయిందే, యిప్పుడు లాడ్జి కెళ్ళి, భోజనాని కెళితేనా? చమట పట్టింది. వో చిన్న స్నానంచేస్తే ?

ఆ ఫర్వాలేదు, లేద్దు అవతల టైమయిపోతుంది.

లేటయితే, పెరియాస్వామి మెస్సు మూసేస్తాడు.

10 నిమిషాలపాటు నడక,

వెత్తలపాక్కు (తమలపాకు) వేసుకుంటూ, పెరియస్వామి, వరండాలో, విలబడ్డాడు.

ఎన్న సార్? యివళా లేటు. ఎల్లా అయిపోచ్చి.

(ఏమిటి సార్? యింత లేటు, అంతా అయిపోయింది?)

ప్చ్, బేడ్ లక్,

కాళ్ళీడ్చుకుంటు, రూమ్ చేరి,

ఆకలవుతుందే ?

కాసిని మంచినీళ్ళు తాగి పడుకుంటే సరి.

ఈ మంచినీళ్ళు కూడా లేని నిర్భాగ్య సోదరులు, ఈ నా పవిత్ర భారతదేశంలో ఎంతమంది లేరు ?

ఛా! నీళ్ళు లేకపోవడ మేమిటి.

రూమ్మేటు, శుభ్రంగా గురక తీస్తున్నాడు.

వెధవ, వీడికేం సమస్యలు, ప్రోబ్లెమ్సు లేవా ?

అదేం, దున్నపోతులా నిద్రపోతాడు.

ప్చ్ అదృష్టవంతుడు.

చాప, పక్క పరచుకొని, లుంగీ కట్టుకుని,

ఆలోచన,


ప్చ్, ఇంకా పదిరోజులుందే జీతం.

రేపెవడినైనా ఓ పది అప్పు అడగాలి.

జీతం రాగానే యిచ్చేయవచ్చు.

చూడాలి.

నిద్ర వస్తుంది. ●



దసరా బొమ్మల కొలువు (ఫొటో: శ్రీ ఎ. ఎల్. కె. ప్రసాద్)

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

వరదపాలైన పంట

దేశంలో అనేక ప్రాంతాలలో వరదలవల్ల పోయినేడు సుమారు 238 మంది మాత్రమే చనిపోయారని, కానయితే 38 కోట్ల విలువ (రూపాయలు) కల పంట నాశనమైపోయిందని లోక్‌సభలో కె. ఎల్. రావుగారన్నారట. జననష్టం బొత్తిగా అంతేనా!

విద్యార్థి అపహరణకి కారణం!


నెల్లూరులో 23 వ తేదీ రాత్రి ఇదిగో టీ త్రాగివస్తానని బజారుకు వెళ్ళిన బియస్సీ విద్యార్థి తిరిగి యింటికి రానేలేదట. వారింట్లో పడున్న వో ఉత్తరంలో "అబ్బాయి క్షేమంగా మీకు కావాలంటే బెంగళూరులోవున్న ఆతని అక్కగారిద్వారా మేము చెప్పే ఫలానా చోటుకు పదివేల రూపాయలు పంపండి. ఈ విషయం పోలీసులకు చెప్పారా...' అనుందట. అయినా ఆ కుర్రాడి తండ్రి మార్గాంతరం తోచక పోలీసులకు చెప్పేశాడట! వారు వూరంతా చెప్పేశారు!

ముప్పు తెచ్చిన మంత్రశక్తులు

ఇరవైయ్యేళ్ళక్రితం తన భర్త మరణానికి, రెండేళ్ళక్రితం తన పాతికేళ్ళ కొడుకు చావుకు, యిప్పుడు తన కూతురు మతిభ్రమణానికి కేవలం తన మేనమామ మంత్రశక్తులు, చేతబడులే కారణమని మైసూరురాష్ట్రంలోని సేర్సికి చెందిన కాహగారిని గ్రామంలో ఒకామె వో యినుప ఆయుధంతో ఆతని తలమీద ఒక్క దెబ్బ కొట్టిందట. దాంతో ఆయన పరమపదించారట—మరి!

విచ్చుకపై బ్రహ్మాస్త్రం!

మధుబెయిన్‌జిల్లా బసోపటి పోలీసు స్టేషనుకు చెందిన యస్సైగారిని, ఆయన అసిస్టెంటుని చంపేస్తానని బెదిరించాడన్న నేరం బనాయించి బెయిలు కూడా వర్తించని పద్ధతి వారెంటుమీద అక్కడి పోలీసు అధికారులు వో ఏణ్ణర్థం పిల్లాడిని అరెష్టు చేశారట. ఈ విషయం సభకు చెబుతూ, బీహారు లెజిస్లేటివ్ కౌన్సిలులో 25 వ తేదీన జగదీష్ నారాయణచౌబేగారు ఆ కుర్రాడి ఫోటో కూడా సభికులకు చూపారట! పెంటాస్టిక్ కాచ్!



విద్యార్థుల ఆగ్రహం

కేరళ కొట్టాయంకు చెందిన కడుత్తురుత్తి అనే వూళ్ళోని వో స్కూల్లో మగపిల్లలను, ఆడపిల్లలను విడదీసి వేరే వెరే టైములలో స్కూలు విడివిడిగా నడప నారంభించినందుకు ఆ స్కూల్లోని విద్యార్థులంతా చేరి హెడ్మాష్టరుగారిమీద విరుచుకు పడ్డారట. ఈ తాండవంలో కొంతమంది విద్యార్థులకు, కొంతమంది ఉపాధ్యాయులకూ కూడా దెబ్బలు తగిలాయట—ఇంతకీ పాయింటు గెల్చిందా, లేదా!

నమ్మకద్రోహం

పాళక్కోడు గ్రామంలో మాణిక్యం అనే వో 30 ఏళ్ళ ఆసామీ తన స్నేహితుడు గోవిందన్ (సామి) లేని సమయంలో ఆతని యింటికి వెళ్ళి అతని భార్యను బలాత్కరించబోయి, అంత పని కుదరక వెళ్ళిపోయాడట. ఈ విషయం విన్న గోవిందన్ తన స్నేహితుడు మాణిక్యాన్ని కలుసుకుని "ఇది న్యాయమా" అనడిగితే తాను తాగిన మైకంలో అలా ప్రవర్తించినట్టుచెప్పి క్షమార్పణ కోరాడట. ఇది గడచిన వో వారానికి అతన్ని కల్లు తనతో త్రాగడానికి ఆహ్వానించి, అయిదుగురు స్నేహితులతోచేరి, ఆతని నోట్లోను, ముక్కులోనూ గుడ్డలు కుక్కి అతన్ని చంపేశాడట. శవపరీక్ష జరిపిన పోలీసులు గోవిందన్ శవాన్ని అయినవారికి వప్పగిస్తే వారు యధావిధిగా ఆ శవాన్ని పాతిపెట్టేశారట. ఆనక మళ్ళీ శవ పరీక్ష సరిగా జరగలేదోచ్చ్ అని ఆ శవాన్ని తవ్వి బయటకు తీసి మళ్ళీ పరీక్షించి హత్యేనని నిర్ణయించారట. పోలీసులు యీ హత్యకు సంబంధించిన వారందర్నీ బంధించేశారట.

* * *


ధర్మపురికి చెందిన చిక్కనంపల్లి అనే గ్రామంలో మారియమ్మాళ్ అనే ఆవిడ తను పెట్లో పెట్టుకున్న నూటయాభై రూపాయలు· చెవి కమ్మలు కనబడకపోడానికి తన మరది సంజీవన్నే కారణమని ఆ వూళ్ళో నలుగురు పెద్దలకూ చెప్పిందట. దీంతో సంజీవన్‌కు కోపంవచ్చి ఆవిడపొట్టలో కత్తితో పొడిచి చంపి పారిపోయాడట.

విమానాశ్రయంలో ఫాన్ పతనం

నటుడు యం.జి.ఆర్ రష్యా మొదలైనదేశాలు తిరిగి స్వదేశం వస్తున్న సందర్భంలో ఆయనకు స్వాగతం పలకడానికి, చూసి ఆనందించడానికి, చూడానికి కొన్ని వేలమంది మద్రాసు విమానాశ్రయంలో చేరారట. 170 కిలోమీటర్ల దూరంలో వున్న విల్లుపురం నుంచి అదే పనిమీద వచ్చి నించున్న వో లాయరుగారి నెత్తిన విమానాశ్రయం లోని వో సీలింగ్ ఫ్యాను పడిందట. ఆ ఫ్యానుకూడా వుత్సాహ—పడుంటుంది.

బెంగుళూరువాసుల భయాందోళనలు


23 వ తేదీన బెంగళూరులో సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజిలో శరీర శాస్త్ర విభాగం అధ్యక్షుడు డాక్టర్ హెచ్. జి. మెహతా కారును వో లారీ ఢీకొన్న ఫలితంగా ఆయన చనిపోయారట. బెంగళూరులో 20 నుంచి 23 వ తేదీ లోగా చాలామంది మాయమయిపోయారట,



25 ఏళ్ళ పుట్టమ్మ అనే ఆవిడ తన ముగ్గురు పిల్లలతోసహా మాయమైపోయిందట. వీరభద్రప్ప అనే వో 40 ఏళ్ళాయన కనుపించడం లేదట. చాంద్ అనే 5 ఏళ్ళ కుర్రాడు గుట్టహళ్ళప్రాంతవాసి మాయమైపోయాడట. మెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒహాయన మటుమాయమైపోయాడట. తమ తమ పిల్లలను రోడ్ల మీద ఎదలడానికి తాము వెళ్ళడానికి కూడా బెంగళూరు జనం జంకుతున్నారట—ఏల?

హరిజన స్త్రీలపై పోలీసుల అత్యాచారం!

బీహారుకు చెందిన మాంఘిర్‌జిల్లాలోని గహలూరులోని వో పోలీసు స్టేషనులో పోలీసులు కొందరు మే రెండో తేదీన అక్కడి హరిజన కాలనీకివెళ్ళి చేతికందిన కొంతమంది స్త్రీలను అవమానించి, కొందరిని చెరచి, కొందరివద్దనుంచి నగలూ అవీ అపహరించి కొందరిని స్టేషనుకు తెచ్చి బంధించారట. ఈ విషయం నిజమా కాదా అన్నవిషయం తేల్చడానికా ప్రభుత్వం వో కమిటీ వేస్తే ఆ కమిటీ నిజమేనని తేల్చిందట—దీనికేమ్మందు!


స్త్రీ = మిస్టరీ !
మీరు కొనిచ్చిన 980 రూపాయల చీర - దాన్ని కట్టుకుంటే నలిగి పోతుందేమోనని - కట్టుకోలా!!
ఏమిటీ! 980 రూపాయల చీరా? నేనెప్పుడు కొనిచ్చానూ??
అబ్బే! ఊరికే అన్నా లెండి!! ఆ సుశీల వినాలనీ!!!
బావ గారింట్లో సత్యనారాయణ వ్రతం!! తొందరగా రెడీ కా! పోదాం!!
అప్పుడే ఏమంత అవసరం!!
మనం వెళ్ళందే వాళ్ళు పూజ ప్రారంభించరు తెలుసా??
నాక్కావల్సింది అదే!!
సుశీల - తనింట్లో బొమ్మల కొలువు పెట్టుకుంది!!
వాళ్ళనీ వీళ్ళనీ అందర్నీ పిల్చుకుంది! వెళ్ళిన వాళ్ళందరూ వట్టి "లో క్లాస్ పీపుల్!!"
నువ్వెందుకలా అనుకోవాలి?
నన్ను కొలువుకు పిలిచిందా? ఆ గడాక్!!



'విశాలి' లో విజయలలిత, కృష్ణంరాజు.



'మాయదారి మల్లిగాడు' లో జయంతి

సినిమా

నవభారత్ ఆర్ట్ ఫిలివ్స్!

మదరాసులో వెలసిన మరొక క్రొత్త నిర్మాణసంస్థ. ఆఫీసును, నాలుగు, కుప్పుస్వామివీధి, మదరాసు—17లో పెట్టడం జరిగింది. ఈ సంస్థకు పి. ఎస్. ప్రకాశ రావు అధినేత.

ప్రౌఢ్యూసరైన పబ్లిషరు!

పి. ఎస్. ప్రకాశరావుకు విజయవాడలో పబ్లిషింగ్ హవుస్‌వుంది. దానిపేరు నవ భారత్ బుక్‌హవుస్. ఈ సంస్థపేరు తెలియనివారుండరు. ఉత్తమ నవలలెన్నో యీ. సంస్థద్వారా ప్రచురితమైనాయి. బుక్‌హవుస్ ద్వారా పేరు, ప్రఖ్యాతులు గడించిన ప్రకాశ రావుకు అభ్యుదయ చిత్రాలను నిర్మించి, కొత్తబాటను సృషి ంచాలి అన్న తలంపు. జనించింది. దాని పర్యవసానమే నవభారత్ ఆర్ట్ ఫిలివ్స్ ఆవిర్భవించింది. వీరు తలపెట్టిన మొదటిచిత్రం పేరు 'ముగ్గురు అమ్మాయిలు.'

ముగ్గురు అమ్మాయిలు ఎవరు?

'ముగ్గురు అమ్మాయిలు'గా చంద్రకళ ప్రమీల, భారతి నటిస్తున్నారు. మరోముఖ్య పాత్రను నాగభూషణం, హాస్య భూమికను రాజబాబు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కన్నప్ప ఛాయను, తోట కళను, బాలు కూర్పును, కె. సుబ్బారావు సహదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. సంగీత సారధ్యాన్ని చలపతిరావు చేపట్టారు.

ఆరుద్ర పాటను బాలు పాడారు

సెప్టెంబరు మొదటిరోజున ఆరుద్ర రాసిన 'ఆకాశంనుండి నాకోసం వచ్చావా, పొంగే అందాల మిఠాయి పొట్లం తెచ్చావా" అన్న పాటను ఎస్. పి. బాల సుబ్రమణ్యం పాడారు. ఈ పాటకు చలపతిరావు కొత్త పద్ధతిని ప్రవేశపెట్టారు. తక్కువ వాయిద్యాల నుపయోగించి, ఎక్కువ ఎఫెక్టును రప్పించారు. ఈ పాట గ్యారంటీగా హిట్ అవుతుంది. చిత్రంలో రాజబాబుపై చిత్రీ

కరించబడుతోంది. చిత్రం షూటింగు సెప్టెంబరు ఆరున ఆరంభమైంది. ఈ చిత్రం ద్వారా పురాణం సుబ్రమణ్యశర్మను సంభాషణల రచయితగా పరిచయం చేస్తున్నారు. వీరు జగమెరిగిన బ్రాహ్మలు. వీరి కలంలోని ప్రత్యేకత ఏమిటో, ఎంతటి ప్రతిభాసమన్వితులో 'ముగ్గురు అమ్మాయిలు' నిరూపిస్తుంది. ఈ చిత్రానికి దర్శకుడు ఎవరో తెలుసా? యావద్భారతం మెచ్చుకొన్న ప్రత్యగాత్మగారే. ట్రీట్‌మెంటులో ప్రత్యేకత, టేకింగులో ప్రత్యేకత ప్రత్యగాత్మలోని ప్రత్యేకత.


పి. ఏ. పి. కి 'స్త్రీ' రచయిత

ఉత్తమచిత్రాలను నిర్మించే కొద్దిసంస్థలలో ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ ఒకటి. ఈ ఈ సంస్థ అధినేత అనుమోలు వెంకట సుబ్బారావుకు కొత్తదనంవున్న కథలను ఎన్నుకునే అలవాటు ఆదినుండి వుంది వుంది అనడానికి నిదర్శనం 'ఇల్లరికం, భార్యాభర్తలు, పునర్‌జన్మ. కులగోత్రాలు' చిత్రాలే. ఇటీవల విడుదలైన 'పల్లెటూరిబావ' ఆంధ్రదేశంలో విజయవంతంగా నడుస్తూ వుంది. ఈ సంస్థ 'అన్‌హోని' కథను తెలుగులో నిర్మించదలచినట్లు లోగడ వ్రాసియున్నాను. అ ప్లానుకు కొంత గడువుపెట్టడం జరిగింది. ఇప్పుడు వేరొక కథను ఎన్నుకోవడం జరిగింది. కథను ప్రత్యగాత్మ వ్రాశారు. ఈ కథకు 'స్త్రీ' చిత్ర రచయిత రా. వి. శాస్త్రి (రాచకొండ విశ్వనాధశాస్త్రి) సంభాషణలను సమకూరుస్తున్నారు. సినిమా అనుకరణ, దర్శకత్వంను ప్రత్యగాత్మ నిర్వహిస్తారు.

ప్రేక్షకుల అభిప్రాయం!

గత మాసం ఆంధ్రదేశం పర్యటించడం జరిగింది. థియేటర్లకు వచ్చే ప్రేక్షకులను, కళాశాల విద్యార్థులను, హోటల్ పనివారలను కలిశాను. వాళ్లద్వారా కొంత సమాచారాన్ని సేకరించాను.

హీరో నాగేశ్వరరావును కలర్ చిత్రాలలో చూడడానికి సంబరపడినంతగా, నలుపు, తెలుపు చిత్రాలకు పడడంలేదు. దసరా



'మనువు—మనసు' లో ప్రకాష్, విజయలలిత, చంద్రకళ.



'జీవితాశయం' లో జయంతి, విజయనిర్మల.

బులో డు, ప్రేమనగర్ చిత్రాల ప్రభావం యిప్పట్లో తగ్గదు అన్నారు వాళ్లు ఆయన్ను మొదటి సగంలో రొమాంటిక్ హీరోగా, రెండవ సగంలో ట్రాజడీ నాయకుడిగా చూడడానికి ప్రేక్షకులు వుబలాట పడుతున్నారు. భగ్నప్రేమికుడిగా ఆయనతప్ప మరొకరు పనికిరారు అన్న అభిప్రాయం వాళ్లది. 'ఆయన్ను యిప్పట్లో రిటైరు కానివ్వము అంటున్నారు అఖిలాంధ్ర ప్రేక్షకులు. ఆయన విరమిస్తే, ఉత్తమ నటనచేసేవాళ్లు ఎక్కడ దొరుకుతారు అన్న సంశయాన్ని వెలిబుచ్చారు. 'ఆయన్ను సంవత్సరానికి నాలుగు చెయ్యమనండి. అప్పుడే ఎప్పుడొస్తుంది, ఎప్పుడొస్తుంది అన్న ఆసక్తి ప్రజలలో వుంటుంది. దేవదాసులాంటి చిత్రం మరొకసారి చెయ్యమనండి' అంటూ నటసామ్రాట్‌పై తమకున్న అభిమాన గౌరవాలను వ్యక్తం చేశారు ప్రేక్షక మహాశయులు.

ట్రాజడీ కింగ్ !

ఈ బిరుదాన్ని ప్రేక్షకులు, పరిశ్రమ వాసులు అక్కినేని నాగేశ్వరరావుకి యిచ్చారు, దేవదాసు విడుదలానంతరం. ఆయన్ను ట్రాజడీకింగ్ ఆఫ్ సౌత్ ఇండియా అని పేర్కొన్నాడు దిలీప్‌కుమార్. ఆయన ధరించిన మజ్ను, దేవదాసు, సలీమ్, సురేన్ పాత్రలు ఎన్ని జన్మలు ఎత్తినా మరువలేనివిగా పోషించారు.

ఆ ట్రాజడీకింగ్‌చేత రొమాంటిక్ వేషాలు వేయించారు మన నిర్మాతలు. రొమాంటిక్ హీరోగా ప్రజలలో ఆయనకున్న పేరు మరొకరికి లేదు అంటే అతిశయోక్తి కాదేమో.

మరపురాని మనిషి

ఇటీవల అక్కినేని నటించిన 'మరపురాని మనిషి' చిత్రాన్ని చూశాను. ట్రాజడీ కింగ్ బిరుదు ఆయనకే స్వంతమా అనిపించింది. నవరసాలు నిండిన రిక్షావాడి పాత్ర ఆయనది. ఆహా! ఎంత అద్భుతంగా అభినయించాడు. కరడుగట్టిన కసాయి గుండెలు కూడా కరిగి కన్నీరు కార్చాల్సిందే 'మరుపురాని మనిషి' చిత్రంలో ఆయన నటనకు. మంచితనం, విశ్వాసంగొన్న పాత్ర ఆయన ధరించినది. ఆయన నటనకు ఆచార్య ఆత్రేయ కలం ఏనుగు బలాన్ని యిచ్చింది. అక్కినేనితో పోటీపడి నటించింది జయంతి. 'మరపురాని మనిషి'ని మరువలేని చిత్రంగా రూపొందించారు 'జీవన తరంగాలు' రామారావు. ఎన్. ఎన్. భట్ నిర్మించిన యీ చిత్రం అన్నపూర్ణా ద్వారా విడుదలవుతుంది.

'మరపురాని మనిషి' చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని వెంకటరత్నం ఛాయను నిర్వహించారు. ప్రధాన పాత్రలను జగ్గయ్య, రంగారావు, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, మంజుల, లత, రోజారమణి, పుష్పకుమారి, రమోల పోషించారు,

మంచి కధలు కావాలి అని కోరేవాళ్లకి యీ చిత్రం మంచిని పంచి, ప్రేక్షకుల మంచి మనస్సును దోచుకుంటుంది.

రాణీ రూపాదేవిగా జయంతి

'మరపురాని మనిషి'లోని జయంతి వేషానికి, సప్తగిరి ప్రొడక్షన్స్‌వారి 'జీవితాశయం'లోని వేషానికివున్న వ్యత్యాసం ఎంతంటే, పోల్చలేనంత అని చెప్పాల్సి వస్తుంది. 'జీవితాశయం'లో రాణీ రూపాదేవిగా జయంతి నటించింది. ఆ పాత్రను గూర్చి కొంత తెలియచేస్తాను.

చిన్నతనంలోనే తల్లి, తండ్రి లేరు యీమెకు. క్రిమినల్ లాయరు భీమశంకరం వద్ద పెరిగి పెద్దదైంది. చదువు, సంస్కారం, సున్నిత మనస్తత్వం యీమె గుణసంపదలు. తాను నమ్మిందే నిజమనుకునే స్వభావం యీమెకు పుట్టుకతో వచ్చింది. అందుకే భూషణ్ కి అర్ధాంగి అవుదామనుకుంది. పెళ్లిరోజు భూషణ్ పరారయినాడని తెలిసి, నిశ్చేష్టురాలైంది. పరువు, మర్యాద పోయింది. పగ, ద్వేషం ఆమెను ఆవరించింది. ప్రపంచానికి తన తల చూపలేక, గృహ నిర్బంధం చేసుకొంది. అయోమయ పరిస్థితిలో వున్న ఆమె యింట్లోకి ఒక పసిపాప ప్రవేశించింది. పద్మను పెంచింది. పైచదువులు చెప్పించింది. ఆమెను భూషణ్ కొడుకు రావ్‌కిచ్చి పెండ్లి చెయ్యడానికి నిశ్చయించింది. తన్ను మోసగించిన వాడి కుమారుడికి గారాబంగా పెంచిన పద్మను యివ్వడానికి మనస్సెలా వొప్పింది? ఆమె నిర్ణయంలో నిండిన అభిప్రాయం ఏమిటి? ఇట్టి మానసికసంఘర్షణకు లోనైన రూపాదేవిపాత్రను జయంతి ఎంత సులువుగా పోషించిందంటే, మీరు చెప్పాల్సిందే. ఈ చిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకుడు.

తల్లిగా జయంతి కుమార్తెగా విజయనిర్మల

'జీవితాశయం' చిత్రంలో తల్లీ కూతురుగా జయంతి, విజయనిర్మల నటించారు.



ముగ్గురు అమ్మాయిలు' రికార్డింగ్ సందర్భంలో ప్రత్యగాత్మ, ప్రకాశరావు, బాలు, చలపతిరావు, కోటేశ్వరరావు, సుబ్బారావు, ఆరుద్ర.



everest/572f/PTM II

కన్నతల్లిగా కాదు—పెంచిన తల్లిగా. విజయనిర్మలను ప్రేమించిన యువకుడు కృష్ణంరాజు, పెండ్లికి సిద్ధమైనవాడు రామమోహన్. రామమోహన్ ఎవరు? జయం తిని మోసంచేసిన నాగభూషణం కుమారుడు. కృష్ణంరాజు, విజయనిర్మలను భార్యాభర్తలుగా చెయ్యడానికి ప్రతినబూనిన వ్యక్తియే ఎస్వీ రంగారావు. ఈ చిత్రంలో కనిపించే ప్రధానపాత్రలన్నీ కధకు అవసరమైనవే. ఇందులో ఏ పాత్రలేకున్నా, కధ చెడుతుంది. కధను అందరూ కలిసి రాశారు. మాటలను సముద్రాల సమకూర్చారు. సంగీతాన్ని రాజేశ్వరరావు, ఛాయను వి. ఎస్. ఆర్. కృష్ణారావు నిర్వహించారు. దర్శకత్వంను కామేశ్వరరావు చేపట్టడంవల్ల, చిత్రం చక్కగా వచ్చియుంటుంది. ఈ చిత్రానికి శ్రీనివాస్ నిర్వాహకుడు.

శోభన్ ఎంత పెరిగాడు?

అనుభవం వచ్చేకొద్దీ, ఫలితం ఆశాజనకంగా వుంటుంది అంటారు పెద్దలు. అది నిజమే అయింది శోభన్ విషయంలో.

చిరంజీవి శోభన్‌బాబుకు పెద్దమలుపును తెచ్చిన పాత్ర 'మానవుడు--దానవుడు'లోని జగన్ అని అసంఖ్యాక ప్రేక్షకుల అభిప్రాయం. ఆ చిత్ర విజయానికి ముఖ్యకారకుడు జగన్ అంటే తప్పు లేదనుకొంటాను. అప్పట్నుంచి మంచి పాత్రలయితేనే అంగీకరించాలి అన్న నిశ్చయానికి వచ్చాడు శోభన్. అందుకే తక్కువ చిత్రాలలో నటించి ఎక్కువపేరు నార్జిస్తున్నాడు.

'ఇదా లోకం'లో అపూర్వ నటన

సమత చిత్రవారి 'ఇదాలోకం' సినిమాను చూశాను. నేను వ్రాస్తే పొగడ్త అని మీరనుకొంటారు, కాని వున్ననిజాన్ని తెలపకపోతే ఆత్మదోషం అవుతుంది. ఈచిత్రంలో ఆరు గెటప్స్‌లో కనిపిస్తాడు. చేసింది ద్విపాత్రాభినయమే అయినా మారువేషాలు వుండడంవల్ల ఆరు అయినాయి. ఎంతో హుందాతనం, పరిపూర్ణత్వం అతడి నటనలో కనిపించింది. ముఖ్యంగా వృద్ధుడి గెటప్‌లో ఆకారం మారింది. అభినయం పెరిగింది. ఈ పాత్రలు నటుడిగా ఆయనకు కొత్త పేరును తెస్తాయి. ఈయనకు శారద, నాగభూషణం, రావుగోపాలరావు మంచి సపోర్టునిచ్చారు, కధలో నిండుదనం+క్రొత్తదనం వుంది. కధను ఛటర్జీ వ్రాయడం జరిగింది. ఆంధ్రపత్రిక రచయిత ఆదివిష్ణు మాటలను సమకూర్చడం సంభవించింది. చక్రవర్తి సంగీతాన్ని, అంకిరెడ్డి కూర్పును, సుకదేవ్ ఛాయను, చలపతిరావు ప్రొడక్షన్ను నిర్వహించారు. ఈ చిత్రాన్ని బాక్సాఫీస్



'ఖైదీబాబాయ్'లో శోభన్‌బాబు, లీనారాయ్.

బంధువు కె. ఎస్. ప్రకాశరావు డైరెక్టు చేశారు. ఆయనకు వాళ్ళ కుమారుడు రాఘవేంద్రరావు సహాయపడ్డాడు. ఈ చిత్రంలో జ్యోతిలక్ష్మి నృత్యం ప్రత్యేక ఆనందాన్ని కలిగిస్తుంది. చిత్రం విడుదలగాక ముందే ఫ్యాన్సీరేటుకు అమ్ముడైనది యిదొక్కటే అనిపిస్తుంది.

ఛటర్జీ కొత్త చిత్రం

'ఇదాలోకం' కధను వ్రాసిన ఛటర్జీ మరొక సముజ్వల సాంఘిక కధను వ్రాశారు. శోభన్‌బాబు యిచ్చే కాల్‌షీట్లనుబట్టి చిత్ర నిర్మాణం జరుగుతోంది అన్నారు ఛటర్జీ. సాహిత్యరంగంలో వీరికి అపార అనుభవం వుంది. వీరిదగ్గర ఒక పెద్ద పుస్తకభాండాగారం వుంది. అన్ని భాషలకు సంబంధించిన నవలలు వున్నాయి.

ఎవరికివారే యమునాతీరే

ప్రముఖ హాస్యనటుడు రాజబాబు లోగడ ఒక చిత్రాన్ని నిర్మించనున్నట్టు ప్రకటించిన విషయం పాఠకులకు గుర్తుందనుకొంటాను. ఆ చిత్రంపేరు 'ఎవరికివారే యమునాతీరే'. కధను ఆయనే వ్రాశారు.

అదేకధను అన్నపూర్ణా కంబైన్స్ అధినేతలకు యిచ్చినట్టు రాజబాబు చెప్పారు. రాజబాబుదగ్గర కథలు చాలా వున్నాయి. తీరిక వేళ దొరికినప్పుడల్లా, ఆయన భావప్రపంచంలో విహరించి, వుత్పన్నమైన ఊహలను వ్రాయడం అలవాటు.

హీరోగా సత్యనారాయణ!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి 'సంసారం—సాగరం' షూటింగు సెప్టెంబరు మొదటి వారంతో పూర్తయింది. కధ, మాటలు, సినిమా అనుకరణ + దర్శకత్వం దాసరి నారాయణరావు చేపట్టారు. ఈ కధలోని నాయకుడి పాత్రను సత్యనారాయణ పోషించారు.

ఇద్దరు పెళ్లాలు!

చిత్రంలో గంపెడు సంసారానికి బాధ్యుడైన వ్యక్తిగా సత్యనారాయణ నటించారు. వుద్యోగం దొరకదు. పిల్లలను పోషించలేడు. పిల్లల బరువు, బాధ్యతలను నెరవేర్చగల

శక్తి ఆయనకు లేదు మొదటిభార్య సంతానాన్ని రెండవభార్య ప్రాణప్రదంగా పెంచుకుంటుంది. మొదటి భార్య శుభ. ఆమె మరణానంతరం జయంతి ఆబాధ్యతను స్వీకరిస్తుంది. క్లిష్టమైన కష్టాలకు లోనైన పాత్రను సత్యనారాయణ అద్భుతంగా పోషించాడు. హీరోగా మాత్రమేనా? ఏ పాత్రనైనా సమర్థవంతంగా పోషించగలడు సత్యనారాయణ. 'సంసారం—సాగరం' హీరో పాత్ర సత్యనారాయణ అంతస్థును అధికం చేస్తుంది. ఈచిత్రాన్ని కె. రాఘవ నిర్మించారు. తారకరామ విడుదల.

తమిళంలో తాత—మనవడు

తెలుగులో సిల్వర్‌జూబ్లీ జరుపుకొన్న 'తాత—మనవడు' చిత్రాన్ని తమిళంలో నిర్మించడానికి నిశ్చయించినట్టు ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత రాఘవ చెప్పారు. ఎస్వీఆర్, అంజలీదేవి తమిళంలో కూడా వున్నారు.

అన్నా చెల్లెలుగా కృష్ణ, జయంతి

గత వారం 'మాయదారి మల్లిగాడు' చిత్రంలో కృష్ణ ధరించిన పాత్రను గూర్చి వివరించాను. అదే చిత్రంలో జయంతి పోషించిన పాత్రను గూర్చి తెలుపుతున్నాను. హీరో కృష్ణకు చెల్లెలుగా నటించింది.

పాపం లాంటి లోకంలో బతికే పంకజం దగ్గరికి నిస్వార్థంగా వచ్చాడు మల్లన్న 'సెల్లెమ్మా' అని పిలిచాడు. ఆ పిలుపుకు ఆమె తన్మయత్వం చెందింది. ఆమె అతన్ని అన్నయ్యా అని పిలిచింది.

మంగళసూత్రానికి నోచుకోని పంకజం తన అన్నయ్యకు ఉంద్రిని యిచ్చి పెండ్లి చేసింది. ఆ పెళ్లి చేసి వచ్చే జన్మలో తనకు పెండ్లియోగం రావాలి అని దేవుణ్ని వేడుకుంది.

అన్నయ్య మీద హత్యానేరం మోపబడినప్పుడు సాక్షిగా పంకజం వచ్చింది. తప్పులో పుట్టి, తప్పులో పెరిగిన ఆమె సాక్ష్యానికి విలువ లేదంది చట్టం. శరీరాన్ని అమ్ముకోడం తప్పు కాదా అని కోర్టు ఆమెను ప్రశ్నించింది. కొనేవాడు వుంటేనే ఏ వస్తువైనా అమ్ముడుపోతుంది అని ఆమె సమాధానం యిచ్చినప్పుడు కోర్టు నిర్ఘాంత పోయింది.

పవిత్రమూర్తి

బ్రతుకుగమనం పాపమే అయినా, మనిషిగా పవిత్రురాలు పంకజం. పవిత్రమూర్తి

పంకజంగా జయంతి ఎంతో ప్రతిభావంతంగా నటించింది. ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిత మైన యీ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు. అన్నపూర్ణా విడుదల.

లలితగా విజయలలిత !

దేవీశంకర్ పిక్చర్స్ 'విశాలి' నవలను చలనచిత్రంగా నిర్మించారు. ఈ కథలోని లలిత పాత్రను విజయలలిత పోషించింది. ఆ వేషం గూర్చి కొన్ని వాక్యాలను వ్రాస్తున్నాను.

'నా పేరు లలిత. నా అన్నయ్య పేరు కుమార్. అతగాడి స్నేహితుడే రామం. దురలవాట్లకు యిద్దరూ దగ్గరి చుట్టాలు. రామం అంటే నాకు ద్వేషం. ఎందుకో తెలుసా ? ఒక రాత్రి తప్ప తాగి నన్ను బలాత్కరించబోయాడు. అతని బారినుండి ఎట్లాగో తప్పించుకొన్నాను. నన్ను రెండు వందలకు కొనినట్టు దుర్భాషలు ఆడాడు. ఆ మాట నన్ను కాల్చివేసింది. అతడికి గుణపాఠం నేర్పా లనిపించింది. అతడి షాపులో వుద్యోగం సంపాదించాను. అతడ్ని కీలుబొమ్మను చేసి ఆడించాలనుకొన్నాను. అతడు నాపై మోజు పెంచుకొని నన్ను పెండ్లి చేసుకొన్నాడు. అయినా అతనిలో అశాంతిని కలిగిద్దాము అనుకొన్నాను. కానీ అతడికి యిదివరకే పెండ్లి అయి, ఒక పాప వుందని తెలిసింది. ఎంతో కుమిలి పోయాను. అతడిపై మరింత ద్వేషాన్ని పెంచుకొన్నాను. ద్వేషం రగిలి ఎంత దూరం వెళ్లిందో తెలుసా ? అతడ్ని నిర్దాక్షిణ్యంగా పరుషపు మాటలు ఆడి, మనస్సును గాయపరిచాను.' నేను చేసినది తప్పా, ఒప్పా అన్నది నిర్ణయించవలసినది ప్రేక్షకులే అంటూంది లలిత పాత్రధారిణి విజయలలిత. ఈ చిత్రానికి అక్కినేని సంజీవి దర్శకుడు. ముఖ్య పాత్రలను శారద, కృష్ణంరాజు, శ్రీధర్, రమాప్రభ, కె. వి చలం, జి. వరలక్ష్మి, ధూళిపాళ, నాగయ్య, రావికొండల రావు పోషించారు. గుత్తికొండ గోపాలరావు సమర్పణ. నిర్మాతలు : కె. రామమోహన రావు, వి. అప్పారావు, విడుదల : తారక రామ ద్వారా అక్టోబరు 6 న విడుదల.

ప్రేమ ఒకరితో... పెండ్లి వేరొకరితో

పూలకుండీలోని మొక్కకు ప్రతి దినం నీరు పోసినందువల్ల, దిన దినానికి క్రొత్త పుంతలతో పెద్దదౌతుంది. కానీ ఎంతో ప్రయాసతో పెంచిన ఆ మొక్క ప్రచండ మైన గాలి లేక వానవల్ల రూపు లేకుండా మాసిపోవచ్చు. ప్రేమ కూడా అంతే. పరువాల వయస్సుకు, పరుగిడే మనస్సులు తోడైనపుడు ప్రేమ పాకం దిన దినానికి పెరిగి, పెండ్లి వరకు వెళుతుంది. కానీ విధి విలాసంవల్ల ఆ ప్రేమ పూర్తిగా పక్వమొంది, పండై, పెండ్లిగా మారకముందే, వూహించని విధంగా మరొకరితో పెండ్లి కావడం జరుగుతుంది.

ప్రకాష్, చంద్రకళను గాఢంగా ప్రేమించాడు. కనుపాపలా లాలించాడు. పసి పాపలా నవ్వించి, కవ్వించి, పెండ్లి చేసుకుంటానని మాటిచ్చాడు. కానీ మాటను నిలబెట్టుకో లేక పోగా, బాట తప్పి, డబ్బుకు బానిసై, పిచ్చిపిల్ల మెడలో పుస్తె త్రాడు కడతాడు. చేసిన బాసను మర్చిపోయాడని, తన నిండు జీవితాన్ని, ఎండిన మోడులా మార్చివేసాడని, ప్రేమను, పగగా మార్చుకొని కక్ష కడుతుంది కన్నీటి మున్నీట మునిగిన చంద్రకళ.

ఇదంతా నిజంగా జరిగిందనుకునేరు సుమా! కాదు. కాదు. సాంధ్యశ్రీ ప్రొడక్షన్సు వారి 'మనువు – మనసు' చిత్రంలో ప్రకాష్, చంద్రకళని ప్రేమించి, విజయలలితను పెండ్లి చేసుకుంటాడు.

పి. త్రినాధరావు నిర్మించిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వాన్ని పి. చిన్నప రెడ్డి నిర్వహించారు.

శోభన్‌బాబు కోరిక తీరిందా ?

పుట్టిన ప్రతిమనిషి, తాను గిట్టేలోపు ఏదో సాధించాలి అన్న తపన కల్గివుండడం తప్పనిసరి అయినప్పటికీ, ఆ సాధనకోసం చేసే ప్రయత్నంలోని దీక్షాదక్షతలు మనిషి మనిషికీ మారుతుంటాయి.

కళాకారుడికి తాను క్లిష్టమైన పాత్రను చేపట్టి, తన నటనకు నల్గురూ ముగ్ధులై బ్రహ్మరథం పట్టాలన్న తృష్ణవుండడం సహజం. అలాంటి కోవకు చెందిన వారిలో శోభన్‌బాబు ఒకడు. సవాలు పాత్రను చేపట్టినప్పుడు సమర్ధవంతంగా నటించి, సెహబాష్ అనిపించుకోవడం శోభన్‌బాబుకు అలవాటు. నచ్చిన పాత్ర దొరికినప్పుడు నిశితంగా పరిశీలించి, నైపుణ్యంగా పోషించాలన్న దాహం శోభన్‌బాబులో వుంది. ఆ దాహం 'ఖైదీబాబాయ్' చిత్రంలో తీరింది. అనేక సంఘర్షణలతోకూడిన లారీ డ్రైవరు రాజా పాత్రలో కొత్త పుంతలను తొక్కాడు శోభన్‌బాబు.

అక్టోబరు అయిదున విడుదల

శ్రీ బాలాజీచిత్ర నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'ఖైదీబాబాయ్'కి ఎడిటింగులో ఎక్స్‌పర్ట్ అయిన కృష్ణ దర్శకుడు, ఆయన చాతుర్యాన్ని నటీనటులందరూ ముక్తకంఠంతో మెచ్చుకొంటున్నారు. ఈ చిత్రానికి బొల్లిముంత రచనను, మహదేవన్ సంగీతాన్ని, సుందరబాబు ఛాయను, ఆదుర్తి హరినాధ్ కూర్పును నిర్వహించారు.



ఇటీవల చండిఘర్‌లో ఆంధ్ర సంఘం వక్షాన, టాగూర్ ఆడిటోరియంలో ప్రదర్శనానంతరం ఆంధ్ర సంఘం సభ్యులతో శ్రీ వేణువాదన్.

క్రొత్తది-ఫోస్‌ఫోమిన్ ఉత్పాదకులనుండి మరియొక ఉత్పాదన

ఫోస్‌ఫోమిన్ ఐరన్

...ఎందుకంటె స్త్రీలకు ఐరన్ అత్యావశ్యకము

స్త్రీలకు ఐరన్ కణములు ఎక్కువగా కావలయును. ఎందుకంటే, వారి శరీరము నుండి ఐరన్ ప్రతి నెల పోతుంది. ఐరన్ శరీరము కోసం ఎంతో మహత్తరమైనది కాబట్టి దీని లోటును పూర్తి చేయవలయును.

చూలింతరాళ్లకు మరియు బాలింతరాళ్లకు ఐరన్ యొక్క ఆవశ్యకత ఎక్కువగా వుంటుంది. ఎందుకంటే పిల్లల శరీరములోకి ఐరన్ వెళ్ళడం ఎంతో అవసరము.


ఐరన్ యొక్క ఈ లోపమును పూర్తి చేయుటకు, శరీరములో ఐరన్ సరియైన పాళ్ళలో వుండుటకు మీరు ఫోస్‌ఫోమిన్ ఐరన్ తీసుకోండి—ప్రతి స్త్రీకి కావలసిన ఒక టానిక్.

ఫోస్‌ఫోమిన్ ఐరన్ శరీరములో ఆరోగ్యమైన రక్త కణముల నిర్మాణమునకు సహకరించును. మీరు యౌవనముతో ఆరోగ్యంగా కనిపిస్తారు.

ఫోస్‌ఫోమిన్ ఐరన్‌లో విటమిన్లు మరియు ఖనిజ పదార్థములు కూడా కలిసివున్నవి—అవి మిమ్మ చురుకుగా ఉత్సాహపూరితులుగా చేయును.

ఈ రోజు నుంచే ఫోస్‌ఫోమిన్ ఐరన్ తీసుకొనుట ప్రారంభించండి. ప్రతి రోజు ఫోస్‌ఫోమిన్ ఐరన్ తీసుకోండి.

కెమిస్టులు అందరివద్ద 2 సైజులలో లభిస్తోంది :
240 మి. లీ. మరియు 480 మి. లీ.





క్రొత్తది! ఫోస్‌ఫోమిన్ ఐరన్—స్త్రీల కోసం ప్రత్యేకమైన ఫార్ములాతో చేయబడిన ప్రథమ టానిక్

SQUIBB SARABHAI CHEMICALS

ఫోస్‌ఫోమిన్, కరంచంద్ ప్రేంచంద్ ప్రైవేట్ లిమిటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుడు ఉపయోగదారులు, కరంచంద్ ప్రేంచంద్ ప్రైవేట్ లిమిటెడ్.

Shilpi HPMA 7A/73 Tel

ముఖ్య పాత్రలను జగ్గయ్య, గుమ్మడి, సత్యనారాయణ, పద్మనాభం, వాణిశ్రీ, షావుకారు జానకి, రమాప్రభ, సుమ, లీనారాయ్ పోషించారు. టి. బాబుల్‌నాథ్ నిర్మించిన యీ చిత్రం అక్టోబరు అయిదున లక్ష్మి ద్వారా విడుదలవుతుంది.

నటరత్న పుట్టినరోజు

పండుగను కోలాహలంగా, కన్నుల పండువుగా జరిపించారు పండరీబాయి, లీలారాణి బంధుమిత్రులు. ఆరోజు పండరీబాయి జీవితంలో మరపురాని మధురమైన రోజు. కల నిజమయిన రోజు. కల ఏమిటి? నిజం గావడమేమిటి? అది మీకు తెలపాలిగా.

చిన్నతనంలో రామారావు అదృశ్యమయ్యారు. ఆయన జాడ, వాడ పండరీబాయికి చాలాకాలంవరకు తెలియలేదు. ఒక శుభదినాన ఆయన యింట్లోకి ప్రవేశించాడు. అతడు తన తనయుడో, కాడో అన్న సందేహాన్ని కూడా నివృత్తి చేసుకొంది. ఎడమ భుజంమీది పుట్టుమచ్చను గుర్తుపట్టింది. ఎవరిజాడ అయితే తెలియదు అని వగచిందో, అతడు రానేవచ్చాడు. ఆమె జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు. తన ఆనందవుత్సాహాలను వెల్లడించే సందర్భం ఆసన్నమైంది ఆమెకు. 'నటరత్న' పుట్టినరోజు వచ్చింది. ఆ రోజు బీద, బిక్కికి అన్నదానం, వస్త్రి దానం చెయ్యడం జరిగింది, పనివారలకు దక్షిణలు యివ్వడం జరిగింది. అందరూ దీవించారు

సినిమా

రామారావును. నూరేండ్లు నిండుగా బ్రతకాలి అని ఆశీర్వదించారు.

'నేటికి మళ్లీ మా యింట్లో ఎంచక్కా పండుగా
ఏఏటా నూరేళ్లూ మళ్లీమళ్లీ పండుగా'

అంటూ అన్నయ్యకు చెల్లెమ్మ హారతి పట్టింది. ఈదృశ్యం శ్రీ గౌతమ్ పిక్చర్స్ వారి 'వాడే—వీడు' చిత్రంలో కనిపిస్తుంది. ఈ పాటను దేవులపల్లి వ్రాయ, సుశీల, జానకి పాడారు. సత్యం సంగీత సారధి. కథ, మాటలు, సినిమా అనుకరణను డి. వి. నరసరాజు సమకూర్చారు. ఈ చిత్రానికి యోగానంద్ దర్శకుడు. గౌతమీ రామబ్రహ్మం నిర్మించిన మరొక మంచి చిత్రమిది.

నాగేశ్వరరావు

చంద్రకళ నటిస్తున్నచిత్రం

ఫణి మాధవీ కంబైన్స్ నిర్మిస్తున్న చిత్రంలో నాగేశ్వరరావు, చంద్రకళ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. అక్కినేనికి చెల్లెలిగా చంద్రకళ నటిస్తుంది. నాయికగా మంజుల నటిస్తున్న యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

ఈస్ట్‌మన్ కలర్

మొదట్లో నలుపు, తెలుపు అనుకొన్నారు, నిర్మాతలు రాజేంద్రప్రసాద్, సుబ్బారావులు. ఇప్పుడు ఈస్ట్‌మన్ కలర్‌కి మార్చుకొన్నారు. ఈ చిత్రానికి వి.ఎస్.ఆర్. స్వామి ఛాయాగ్రాహకుడు. ముఖ్య పాత్రలను జగ్గయ్య (గెస్టు) సత్యనారాయణ, రాజబాబు పోషిస్తున్నారు.

విలన్‌గా గిరిబాబు

'జగమేమాయ' విలన్ గిరిబాబుకు యీ చిత్రంలో దుష్టపాత్ర నివ్వబడింది. చంద్రకళ ప్రక్కన నటించే వేషం యిది. ఈ చిత్రానికి రాఘువులు సంగీత సారధి.

ఎవరీ రాఘువులు?

ఈ రాఘువులు ఎవరోకాదు. ప్రముఖ సంగీత దర్శకులిద్దరివద్ద శుశ్రూష చేసిన మనిషి. సంగీతం బాగా పాడగల మనిషి. 'జీవన తరంగాలు' చిత్రంలో తన శక్తిని నిరూపించుకొన్న మనిషి. ఆయన అక్కినేని చిత్రానికి సంగీతం సమకూర్చే మొదటి చిత్రం యిదే.

'రక్త సంబంధం' లాంటి కధాంశం గొప్ప చిత్రం యిది. దీనికి గొల్లపూడి రచయిత షూటింగు హైదాబాదు సారధీ స్టుడియో. లక్ష్మి ఫిలింస్ విడుదల.

పసుమర్తి కీర్తి!

మనదేశం గర్వించదగిన నృత్య దర్శకులు కొందరే వున్నారు. అట్టి కొద్దిమందిలో పసుమర్తి కృష్ణమూర్తి ఒకరు. ఆయన చేపట్టే విధానంలో సభ్యత వుంటుంది. ఆయన చెప్పే పద్ధతిలో శీలం కనిపిస్తుంది. ఆయన సమకూర్చే పదాలలో సంపద వుంటుంది.


ఆయన ప్రతిభను చాటి చెప్పే విధంగా 'అందాల రాముడు'లోని కోలాటం నృత్యం రూపొందింది, అలాగే 'ఇదాలోకం'లో జ్యోతిలక్ష్మి నృత్యంలో పసుమర్తి బాణీ కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. నృత్య దర్శకుడు గట్టివాడు అయినప్పుడే, ఆ నృత్యాన్ని అభినయించే కళాకారులకు సుఖం వుంటుంది, సౌలభ్యం లభిస్తుంది.

—శ్రీనివాస్



తెలుగు ఎకాడెమీ పాఠ్యపుస్తకాన్ని ఎకాడెమీ అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు ఆవిష్కరిస్తున్న దృశ్యం. ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎం. వి. రాజగోపాల్ (విద్యాశాఖ కార్యదర్శి), ఎకాడెమీ డైరెక్టరు శ్రీ పి.ఎస్.ఆర్. అప్పారావుగార్లనికూడా చిత్రంలో చూడవచ్చు. —(ఫోటో ఎం. ఎ. రహీమ్)


BHARANI PICTURES MADRAS 17
భరణీ పిక్చర్స్
విచిత్ర వివాహం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ
ఒక పొరపాటును
దిద్దడానికి
మరొక
పొరపాటు చేస్తే
అది పెద్ద గాలివానగా
ఎలా మారిందో
చూడండి!
Veekay
నవయుగ



వారఫలం

5-10-1973 శుక్రవారం మొదలు

11-10-1973 గురువారం వరకు

మేషం:—వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది, సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో అనవసరమైన శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

వృషభం:—వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మిధునం:—మీరు శ్రమపడినా ఫలితం దక్కదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

కర్కాటకం:—మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వారంమధ్యలో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో అన్నివ్యవహారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

సింహం:—వృత్తిలో పోటీదారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కన్య:—మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. పోటీ వారితో వాదప్రతివాదాలు తగవు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వారం ఆఖరులో భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి.

స్త్రీలకు— కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు

తుల:—అన్నివ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా, ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం:—వ్యాపారవిస్తరణ ప్రయత్నాలుబాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. మీకు ముమ్ముందు లాభించ గల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. నూతన విషయాలను తెలుసుకొంటారు.

ధనుస్సు:—రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అడావుడి అధికంగా వుంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం:—వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

కుంభం:—సహాయం చేస్తామన్న వారు సమయానికి తప్పుకోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారంమధ్యలో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం:—వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. వారంమధ్యలో అధికవ్యయం జరుగుతుంది మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో తిరిగి అన్ని వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

—మహేష్



పెద్దకథ

[illegible]

కొడముది రుక్మిణీదేవి

ప్రారంభం!

నాలుగు వైపులా నలుగురూ కూర్చుని, ముక్కల్ని చాలా జాగ్రత్తగా సర్దుకున్న తరువాత చిన్న చిరునవ్వులతో చూస్తున్నారు.

"ఈ వేళ 'గెలుపు' పరంధామయ్యదే! మహామంచి శకునంలో బయలు 'దాడు'" చిరునవ్వు నవ్వుతూ అన్నాడు శేషయ్య.

'ఏం గెలుపో! జీవితంలో ఓడిపోయిన నన్ను, ఈ ఆటలోనైనా గెలవనివ్వండి' పరంధామయ్య ఆ మాటలు గంభీరంగా అన్నా, వాటివెనుక గూడుకట్టుకున్న బాధ అక్కడున్న నలుగురికీ కొత్తగాదు కనుక, ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

అది వేసవికాలం. వైశాఖం మొదలైందేమో, ఎండ నిప్పులు చెరుగుతున్నది. ఎంత ఎండ, వడగాలి వచ్చినా, వడగళ్ళ వాన, తుఫాను వచ్చినా, వాళ్ళు నలుగురూ ఆ నాలుగు గంటల పేకాట ఆడటం మానరు.

వాళ్ళు నలుగురూ కూడా, దరిదాపు వయసంతాలు లెఖ్ఖబెట్టి, ఎవరి బరువు బాధ్యతల్ని వాళ్ళు నెరవేర్చి, అనుభవాలతో తలలు పండించుకుని, తరువాత జీవితాన్ని తామరాకు మీద నీటిబిందువుల్లా గడుపుతున్నవాళ్ళే. బాల్యంలో కలిసి చదువుకున్నా, వృత్తిరీత్యా మధ్యలో ఒకరికొకరు దూరమై, ఉద్యోగ విరమణానంతరం తిరిగి ఎవరి స్వస్థలాలకు వాళ్ళు చేరుకున్నారు.

రిటైరయిన పరంధామయ్య తనకు వద్దెటూళ్ళో పెద్దలు ఇచ్చిన లోగిళ్ళ

రెండెకరాల పసుపు తోట వున్నందున ఆస్తిలో గావుకువేదేమిటి? కన్నె పెంపకం ఎక్కడున్నా వస్తుంది — అనుకుని పెళ్ళికు తరలివచ్చాడు. అయితే ఆయన కోరుకున్న విశ్రాంతి లభించకముందే, దురదృష్టం వెంటాడి, ఒక్క గానొక్క కూతురు రామాక్షిని, పసుపు కుంకాలకు దూరంచేసి, ఆరేళ్ళ పిండె కొడుకు రవితోసహా పుట్టింటికి చేర్చింది విధి. దాంతో క్రుంగిపోయి, అసలే అనారోగ్యం మనిషేమో, ఆ వంట ఇల్లాలు అరుంధతి ఎన్నాళ్ళో తిరక్కుండా పైలోకానికి వెళ్ళిపోయింది.

అప్పట్నుంచి ఆ తండ్రీ, కూతుళ్ళు రవిమీద ఆశలు పెంచుకుంటూ బ్రతుకు భారం మోస్తున్నారు.

'ఎంత సేపయ్యా! ముక్కలు కలపటం?' వెంటనే చెమట పక్కనున్న తుండుగుడ్డతో తుడుచుకుంటూ అన్నాడు రామనాథం.

అంతలో వీధి తలుపు నెట్టుకుని గబగబ లోపలికి వచ్చాడు, పదేళ్ళ మిదేళ్ళ కుర్రాడు, లాగు జేబులోనుంచి గులాబీ రంగు కవరు తీస్తూ,

'నీకు ఉత్తరం వచ్చింది తాతయ్యా!' అన్నాడు.

'ఎక్కడినుంచిరా?' చేతిలో ముక్కలు పరిశీలనగా చూస్తూ అడిగాడు పరంధామయ్య.


'ఇదుగో! నాకేం తెలుసు?' అంటూ, అందించాడు ఉత్తరాన్ని పరంధామయ్య మనవడు రవి.

కవరు అందుకున్న పరంధామయ్య, దస్తూరి గుర్తుపట్టి, చేతిలోవున్న ముక్కల్ని కిందపడేసి కవరు చింపుతూ, 'ఎప్పుడు వచ్చిందిరా? ఇప్పుడు తీసుకువచ్చావూ!' అన్నాడు.

'ఇప్పుడే తాతయ్యా! నేను వాకిట్లో మంచుంటే. పోస్టు ఖంట్రాతు ఇచ్చాడు, అమ్మకూడా చెప్పకుండా నీ దగ్గరకే తీసుకువచ్చాను' తన తప్పేమీ లేదన్నట్లు చెప్పాడు రవి.

కవరు చింపి, ఉత్తరం చదువుతున్న పరంధామయ్య మొహంలో మారుతున్న రంగుల్ని చూసి, 'ఎక్కడ్నుంచయ్యా!' అన్నాడు శేషయ్య.

'అబ్బాయి దగ్గర్నుంచి' సంతోషంతో గొంతుపూడిపోగా, మాట పెదుల్చుకుని అన్నాడు పరంధామయ్య.





భూమి గుండ్రంగా ఉంది

'ఏం రాశాడేమిటి?' రామనాథం ఆతృతగా అడిగాడు.

'నన్ను తన దగ్గరకు రమ్మని రాశాడు.' అని చెబుతూ, నాలుగు పంక్తులకు మించని ఆ ఉత్తరాన్ని అప్పటికప్పుడే పదిసార్లు చదివి, మడిచి జేబులో పెట్టుకుంటూ, పక్కనున్న ఉత్తరీయం దులిపి భుజంమీద వేసుకుని లేవబోయాడు.

'అప్పుడే లేస్తున్నావేమిటి? ఇంకో రెండు ఆటలు వేద్దాం' అన్నాడు రంగయ్య.

'ఇక చాలు. గెలుపు నాదే! లేచినవేళ మంచిది. అబ్బాయి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చిన సంగతి కామాక్షికి చెప్పాలి' అంటూ, వాళ్ళ సమాధానంకోసం ఎదురుచూడకుండా ముందుకు సాగిపోయాడు పరంధామయ్య.

నల్గుగంటలకుగానిరాని తండ్రి అప్పుడే ఇంటికి రావటంతో ఆశ్చర్యపడి, బియ్యపు చాట పక్కకు పెడుతూ, 'మంచినీళ్ళు కావాలా నాన్నా?' అన్నది కామాక్షి.

'వద్దమ్మా! ఇదుగో ఉత్తరం' అంటూ కూతురుచేతికిచ్చాడు

మడతవిప్పి చదివిన ఉత్తరం పక్కన పెడుతూ,

'ఏం నిర్ణయించుకున్నారు నాన్నా?' అన్నది మెల్లగా.

'ఈ ఉత్తరంకోసమేనమ్మా! ఇన్నాళ్ళూ కళ్ళుకాయలు కాచేలా ఎదురుచూసింది. వాడి మనస్సు చాలా మెత్తనమ్మా!'

తండ్రి మాట్లాడుతున్నప్పుడు ఆయన కళ్ళలో ప్రస్ఫుటమైన వెలుగుచూసి, ఒక్క క్షణం మనసు ఆర్ద్రమై, వెంటనే ఏదో భయం ఆవరించుకోగా, నోట మాటరా లేదు ఆమెకు.

'ఏమిటమ్మా! అంతగా ఆలోచిస్తున్నావు? ఆ కళ్ళల్లో నీళ్ళేమిటి?' ఆతృతగా అడిగాడు కూతుర్ని పరంధామయ్య.

'నన్ను చూసి ఇక్కడకు వచ్చానో, అదే కరువైతే, నేనుమాత్రం ఇక్కడెందుకు నాన్నా!' అన్నది.

'నిన్ను వదిలిపెట్టి వెళ్తాననుకున్నావా తల్లీ, అందరం కలిసే వెళ్దాం. ఇవ్వాళ కాకపోతే రేపైనా బస్తీకాపరం పెట్టాల్సిందే కదా! పిల్లవాడికోసం. అసలు అన్నయ్య ఇంతలో ఇంతగా మారి పోయాడో! పోతూ పోతూ 'చెల్లెమ్మా నా బిడ్డ రత్నం అని!' తల్లి పోయినప్పుడు తండ్రి కొడుకూ పడ్డ ఘర్షణ గుర్తువచ్చి, రక్తసంబంధం అంటే ఇదేకాబోలు, అప్పుడు విన్నమాటలన్నాడు నాన్నని అన్నయ్య. ఇపుడు ఆయనకు అందులో ఏ ఒకటీ గుర్తులేకపోగా, కొడుకో రత్నం అని పొంగి పోతున్నాడు. మనుకారాల పొంగులో గతాన్ని వింత తేలిగ్గా మర్చిపోగల్గాడు అనుకున్నది మనసులో.

కూతురు మౌనం ఆయనకు భయాన్ని కల్గించగా,

'ఏ కష్టంలేదా కామాక్షీ!' అన్నాడు పరంధామయ్య.

ఇప్పుడు తను రానంటే, తనగురించి ఆయన ఇక్కడే వుండిపోవాలి. రెండేళ్ళు పోతే గని చదువుకోసం బస్తీకి వెళ్ళాల్సిందే! తనగురించి ఆయన బాధపడకూడదు. పైకి గంభీరంగావున్నా, కొడుకు నీడన తన శేషజీవితాన్ని గడపాలన్న ఆ తండ్రి కోర్కె తనకు తెలుసు. అందుకే ఒక నిర్ణయానికి వచ్చింది కామాక్షి. తండ్రికి వస్తున్న పించను, రెండెకరాల్లో పంటకు తోడుగా తను మిషనుకుట్టి రోజుకు రెండు మూడు రూపాయలు చూస్తున్నా ఇక్కడ. అది బస్తీకనుక మరి కాస్త కష్టపడితే, రోజుకు అయిదారు రూపాయలు సంపాయించుకో వచ్చు. ఒకరికి భారంలేకుండా తన ఖర్చు తను పెట్టుకోవచ్చు, అనిపించింది కామాక్షికి.

'ఇందులో నువ్వింతగా ఆలోచించవలసిందేమిటో నాకు అర్థంకావటం లేదమ్మా! నేనూ పెద్దవాణ్ణయి పోతున్నాను. సంసారపు బాధ్యతలు అన్నయ్యవిమాత్రం కావా? నా కళ్ళముందే, చిన్ను వాడి అండన చేరగలదనుకున్నాను.'

సరేనమ్మా, ఆలోచించుకో అన్నాడు పరంధామయ్య.

'నాకేఆలోచనా లేదు నాన్నా!' మంచి రోజు చూసి బయల్దేరుదాం. నువ్వెక్కడ వుంటే, నేనూ అక్కడే వుంటాను' నవ్వుతూ అన్నా ఆమెను ఏదో శంక వదల్లేదు.

తృప్తిపడ్డ మనస్సుతో, 'నేను అలా బయటకు వెళ్ళొస్తాను. తలుపేసుకో!' అంటూ కాళ్ళకు చెప్పులుతొడుక్కుని, చేతి కర్రతీసుకుని బయటకు వెళ్ళాడు ఆయన.

వెలుగుని కబళిస్తూ, చీకట్లు అవ

రితలంపై పరిహారం చేస్తుండగా. వీధి వైపు తెరిచిన్నప్పు, వారకిన్ చెంతకు వెలికించి, కొయ్య అందించి, తీయ్యంపడేసి వచ్చి, అరుగుమీద కూర్చున్న కామాక్షి మనస్సు స్థిమితం లేకుండా ఏమేమిటో ఆలోచిస్తున్నది.

ఇక్కడి జీవితానికీ, అక్కడి జీవితానికీ ఎంతో తేడా. అమ్మ పోయినప్పుడు ఇక్కడికి వచ్చిన కొత్తలో ఎంతో బాధనన్పించింది. ఇక్కడ నర్సైన దీపాలు లేవు, ఫ్యాన్లు లేవు, ఆమెకు ఆదా మంచిదే! ఒకసారి ఏదో తొందరపడి ఒక మాట అన్నదని, అయినవాళ్ళూ, కాని వాళ్ళూ ఆమెను నానామాటలన్నారు. ఇప్పుడు నలుగురు బిడ్డల తల్లి. ఇంకా బాధ్యత తెలుసుకునివుండాలి.

'అమ్మా! అన్నం పెట్టవూ?' అంటూ వచ్చి, కాళ్ళు కడుక్కుంటున్న కొడుకుని, 'ఇంతసేపు ఎక్కడికి వెళ్ళావురా?' అన్నది కామాక్షి.

'మేము మా మావయ్యగారి ఊరు వెళ్ళిపోతున్నామని, నా స్నేహితులందరికీ చెప్పి వచ్చాను. అన్నీ సర్దిందమ్మా!' అన్నాడు వాడు.

'మావయ్య నీకు తెలుసా, ఎవరు చెప్పారు' కొడుకు కళ్ళల్లోకి ప్రేమగా చూస్తూ అడిగింది కామాక్షి.

'మావయ్యంటే భలే ఇష్టం నాకు, చెప్పాడు నాన్నగారు!'

'అప్పుడే మనసు పెద్దవాడివయినట్లు మాట్లాడుతావేం!' కొడుకు కురుకుతనానికి మురిసిపోతూ, లోపలికి వెళ్ళి కంచం పెట్టి అన్నం పెట్టబోతుంటే పరంధామయ్య వచ్చాడు. వస్తూనే,

'నాకూ అన్నం పెడతావా? ఆకలిగా వున్నది.' అన్నాడు చిన్న పిల్లవాడిలాగా.

'అన్నమేం లేదు రండి.' అంటూ ముగ్గురికి ఒక్కసారే వడ్డించింది

'ఇంతసేపు శేషయ్యగారింట్లో సంబారం చూశాను. ఎల్లుండి మంచిది. రేపు, ఎల్లుండిలో సామాను సర్దుకుని బయల్దేరదాం!' చిరునవ్వుతో కూర్చుంటూ, కొడుకుకు చెప్పాడు ఆయన.

తండ్రి మాటలకు నవ్వింది కామాక్షి. గుండె నిండుగా కాదా ఆయనముఖంలో ప్రస్ఫుటమౌతున్న ఆనందోత్సాహాలు ఆమెను ప్రయాణ సన్నద్ధురాల్ని చేసినాయి.

'నాన్నా! బిందెలు రెండూ మంచం కింద పెట్టనా?' తండ్రిని అడిగింది కామాక్షి.

'అందరం వెళ్తే అక్కడ కావొద్దుటమ్మా! ఇక్కడ అవేం పెళ్ళిపోవు పెడతాయా! గోతంలో వెయి' అన్నాడు పరంధామయ్య. మళ్ళీ ఏదో గుర్తువచ్చినట్లు, 'కామాక్షీ, ఆ ఇత్తడి గిన్నెలు మధ్యగదిలో అలమార్లో పెట్టి తాళం వెయ్యి' అన్నాడు.

'అక్కడ సరిపడా గిన్నెలు ఉన్నాయో లేదో, బిందెలు సంచిలోనే అవి వేస్తాను' అన్నది ఆమె.

'అమ్మా! నా కంచం తీసుకురా అక్కడ

అన్నం తినటానికి కాదుట్నా!' అంటూ కంచం తీసుకువచ్చి ఇత్తడి సామాను వేసిన గోతంలో పడెయ్యబోయాడు రవి.

'అందులో వద్దు బాబూ! సొట్టలు పడుతుంది. స్టీలు సామానంతా ఒక పెట్టెలో పెడదాం.'

'ఏమిటే? స్టీలు సామానుకూడా తీసుకు వెళ్తున్నావా?'

ఆశ్చర్యంగా అడిగాడు వరంధామయ్య.

'అవున్నాన్నా! తాళంవేసివున్న ఇంట్లో సామాను ఎందుకూ? దూరాభారం వెళ్తున్నాం, మనతోనే తీసుకువెళ్ళటం మంచిది.'

'కామాక్షీ! నా వెండి కంచం, పట్టు బట్ట నా పెట్టెలో పెట్టు. బోషాణం సొరుగులోవున్న కాగితాలుకూడా పెట్టు. ఎలుకలు కొరికేస్తాయేమో!'

'అన్నీ సర్దాను నాన్నా!'

'రేపు ఆ బియ్యం బస్తాలోనే, ఇంట్లోవున్న చింతపండు, మిరపకాయలు కూడా పడేయి.'

'మినుములుకూడా రేపు సర్దవచ్చుగా?'

అక్కడికి ఎందుకమ్మా మినుము.'

'పిల్లలున్న ఇల్లు. ఇంట్లో బట్టలూ కుట్టుకోవచ్చు. పైగా బస్తీ. నాలుగు రాళ్ళు కళ్ళజూడొచ్చు.'

'సరే నీ ఇష్టం.'

ఆ రెండు రోజులూ కామాక్షికీ, వరంధామయ్యకూ క్షణం తీరిక లేదు. ఆయన ఆ ఊర్నుంచి వెళ్ళిపోతున్నాడంటే, ఆయన మిత్రులకు బాధ కలిగినా, 'ఆయన కోరిక నెరవేరి కొడుకు దగ్గరకు వెళ్తున్నాడు గదా' అని సరిపెట్టుకున్నారు.

'నాన్నా! కౌలు సంగతి వెంకయ్యతో మాట్లాడి వచ్చారా?' తండ్రిని అడిగింది కామాక్షి.

'ఇప్పుడెక్కడి కౌలమ్మా! నాలుగు నెల్ల నాటి మాట, అయినా ఒకసారి కరణంతో చెప్పి వచ్చాలే, 'వీలైతే నేను గానీ, అబ్బాయి గానీ వస్తాం, లేకపోతే నువ్వే వసూలుచేసి పంపించమని' అంటూ వరండాలోకి వెళ్ళాడు.

పక్కలు వెయ్యటం పూర్తిచేసి, తలుపులన్నీ వేసివచ్చి, బెడ్‌లైటు తగ్గించి, మంచం మీద పడుకున్నది కామాక్షి. అప్పటికే వరంధామయ్యకు కునుకు పట్టింది. రవి ఒళ్ళు మరచి నిద్రపోతున్నాడు. ఆమెకు

భూమి గుండ్రంగా ఉంది

మాత్రం రెప్ప మూత పడటంలేదు. ఆకాశం వైపే చూస్తూ పడుకున్న కామాక్షికి, లెక్కకు మించిన చుక్కల మధ్య, వెండుగా నవ్వుతున్న శుక్లపక్ష చంద్రుడు కపబడే సరికి, వర్తమానం విరిసిన హరివిల్లులా కళ్ళముందు విచ్చింది. అన్నయ్య పిల్లలు చక్కగా చదువుకుంటున్నారు. వాళ్ళతో పోటీపడి చదివించాలి రవిని. వాడు మంచి బట్టలు, బూట్లు వేసుకుని, మొయ్యలేనన్ని పుస్తకాలు తీసుకుని పట్నంలో బడికి వెళ్తుంటే, అబ్బ...ఎలాగైనా వాణ్ని పెద్ద చదువు చదివించాలి. ఎటూ నాన్న అండ వున్నది. అన్నయ్య కూడా బాగానే సంపాయిస్తున్నాడు. వాడి నలుగురు పిల్లలకూ తోడు, వీడొక్కడూ బరువు అవుతాడా? అన్నయ్య పిల్లల్తో పోటీపడి చదివించాలి రవిని. పిల్లలకు ఒకరితో పోటీ పడి చదవటంటే మహా సరదాగా వుంటుంది. చిన్న కారేజీ కొని, మధ్యాహ్నానికి కాస్త మజ్జిగ అన్నం పెట్టి ఇవ్వాలి. ఇంతకో ఇంత మార్పు వస్తుందని కల్లో కూడా అనుకోలేదు.'

బంగాళదుంపలతో పొరాటాలు

కావలసినవి	—కొంతలు—(ఒకరికి)
బంగాళదుంపలు	—100 గ్రా.
పచ్చిమిరపకాయలు	— 2 గ్రా(ఒకటిచిన్నది)
అల్లం	— 2 గ్రా ($\frac{1}{2}$ అంగుళం ముక్క)
కొత్తిమీర	— రెండు రెమ్మలు
ఉప్పు	— 1 చెంచాడు.
మంచి గోధుమ పిండి	— $\frac{1}{4}$ కప్.

బంగాళాదుంపలు వుడికించి, తొక్కవొలిచి, పచ్చిమిరపకాయలు, అల్లం, కొత్తిమీర వేసి రుబ్బుకోవాలి ఉప్పుకలపాలి గోధుమ పిండి ముద్దగా కలుపుకోవాలి. పిండిని నాల్గు వుండలు చేసి, రుబ్బిన బంగాళా దుంపను కూడా నాల్గు వుండలు చెయ్యాలి. బంగాళదుంప వుండలని గోధుమపిండివుండల లోపెట్టి, చపాతీగా వొత్తాలి. పెనముమీద కాల్చాలి. కొద్దిగా దోరగా వున్నప్పుడు, రెండు వేపులకు తిరగవేసి వడ్డించుకోవాలి.

—కూ రా

'కామాక్షి ఆలోచనలకు అంతరాయంగా, కాకుల కలకలారావాలు వినిపించినయి. బద్ధకంగా మంచంమీదనుంచి లేచి, చీపురు తీసుకుని వీధిలోకి వెళ్ళింది. ఏ పని చేస్తున్నా,

'ఈ పని ఇవ్వాల్టితో సరి గదా!' అనిపిస్తున్నది.

బయటకు వెళ్తే, 'ఈ వేళేనా ప్రయాణం, మీరు లేకపోతే సందడి వుండదు' అంటూ పలకరించి ఆ మాట, ఈ మాట మాట్లాడుతున్నారు. ఇరుగు, పొరుగు. ఒక్కొక్కసారి అలాంటి ఆప్తుల్ని వదలి వెళ్లాలంటే కామాక్షికి బాధని పిస్తున్నది. 'మళ్ళీ, 'ఏమిటో ఎవరి బ్రతుకులు వాళ్ళవి. ఒకరి సంతోషంకోసం ఒకరి అవసరం మానుకోరు గదా! అలావుంటున్న వాతావరణం కనుక ఆట్లా అని పిస్తున్నది, రేపు అక్కడికి వెళ్తే ఎంతో మంది పరిచయమౌతారు' అనుకున్నది.

'అమ్మా! తాతయ్య పిలుస్తున్నాడు!' అంటూ రవి రావటంతో,

'వస్తాం పిన్నీ! మళ్ళీ మేం వెళ్ళేటప్పుడు కనిపిస్తామో లేదో!' అంటూ లోపలకు వచ్చింది.

అప్పటికే వరంధామయ్య చలువ చేసిన గోరంచు పంచె కట్టుకుని, లాల్చీ తొడుక్కుని, సన్న జరీ ఉత్తరీయం భుజం మీద వేసుకుని ప్రయాణానికి సిద్ధంగా వున్నాడు.

లోపలకు వస్తున్న కూతుర్ని చూసి, 'వేళ అవుతున్నదమ్మా! నేను వెళ్ళి బండి తీసుకువస్తాను. నీ పని కానీ!' అంటూ బయటకు నడిచాడు.

తండ్రి వెళ్ళగానే, ఇంకేమైనా సర్దవలసినవి వున్నయ్యేమోనని, ఇల్లు నాలుగు మూలలా చూసి, మొహం కడుక్కువచ్చి, వెంకటగిరి జరీ చీర కట్టుకుని, తల దువ్వుకుని, అంతకుముందే పెట్టెలోనుంచి తీసి, చీర చెంగుకు కట్టుకున్న గొండు పేటల గొలుసు మెళ్ళో వేసుకుని, తండ్రి రాకకోసం ఎదురు చూస్తూ కూచున్నది.

'ఎంతసేపటికీ తాతయ్య రాడేం!' త్వరగా వెళ్ళాలని రవి ఆరాటం.

'బాబూ! పుస్తకాలన్నీ సర్దుకున్నావా?' కొడుకు చొక్కా కాలరు సరిచేస్తూ అడిగింది కామాక్షి.


Arthi
వాష్-ఎన్-వేర్ 2 x 2 వాయిల్స్
Lavanya
వాష్-ఎన్-వేర్ 2 x 2 కేంబ్రిక్స్
Suchitra
హెచ్. టి. వాయిల్స్
Sharmila
సెమి వుల్ వాయిల్స్
Pushpanjali
వాష్-ఎన్-వేర్ డైయ్డ్ కేంబ్రిక్ వాయిల్స్
దావణగెరె
బట్టలు
ది దావణగెరె కాటన్ మిల్స్ లిమిటెడ్—
—సాంప్రదాయముగా సమకాలిక సౌందర్యమును సమకూర్చునవి
Thomas/DCM/10-e Tel

భూమి గుండ్రంగా ఉంది

'అ! అయినా ఏం. పాత పుస్తకా లెందుకు. అక్కడ కొత్తవి కొంటా!' ఉత్సాహంగా అన్నాడు వాడు.

సరిగ్గా ఎనిమిది గంటల చప్పుడు విని బడేసరికి, బయటకు తొంగి చూసింది కామాక్షి. వెంకయ్య బండికి గూడు కట్టి, లోపల మెత్తగా గడ్డి పరిచి, పైన గొంగళి వేసి, తీసుకువచ్చాడు బండి.

వరంధామయ్య వెనుకనే, 'ఇంకా ఆలస్యం చేస్తే లాభంలేదు.' అంటూ తొందర పెట్టాడు. రవి ఉత్సాహానికి అంతే లేదు.

మొత్తం మీద రెండు ట్రంకు పెట్టెలూ, రెండు గోనె సంచులూ, ఒక పరుపూ, చిన్న చిన్న సంచులు రెండూ, బండి వెనకకి పైగా సామానే పరచబడింది. కామాక్షీ, వరంధామయ్యా, రవీ, సర్దుకుని కూర్చోగానే గంటలు గల గల్లాడించు కుంటూ, బండి ముందుకు వెళ్ళుతుంటే, మర్రిచెట్టూ, రామాలయ ధ్వజస్థంభమూ, పంచాయతీ ఆఫీసూ క్రమ క్రమంగా దూరమవుతున్నాయి.

* * *

వాకిట్లో టాక్సీ ఆగిన చప్పుడు, చేతిలో ఉన్న కాఫీ గ్లాసు కింద పెట్టి తొంగి చూశాడు. తండ్రీ, చెల్లెలు కనబడేసరికి, 'జానకీ! ఎవరొచ్చారో చూడు' అంటూ బయటకు వెళ్ళాడు శేషగిరి. వరంధామయ్య పెట్టె తీస్తుంటే, 'మీరు వదలండి నాన్నా నేనూ, కామాక్షి తీసుకొస్తాం' అంటూ తండ్రి చేతిలో పెట్టె తీసుకున్నాడు.

'అన్నీ జాగ్రత్తగా తీసుకురండి' అంటూ ఆయన గుమ్మంలోకి వస్తుంటే, 'తాతయ్య వచ్చాడు తాతయ్యొచ్చాడు' అంటూ ఇద్దరు మనవలు, ఇద్దరు మనవరాళ్లు ఎదురు వచ్చి, చుట్టూ మూగి కదలనివ్వ లేదు.

'తాతయ్యని లోపలికి రానివ్వండిరా?' అన్నది అప్పుడే చెంబుతో నీళ్ళు తీసుకువచ్చి అక్కడ నుంచున్న జానకి.

ముసలాయన ముందుకు నడవగానే, మగ పిల్లలిద్దరూ, వాకిట్లో ఉన్న రవిదగ్గరకు వెళ్ళి, 'రా, రా!' అన్నారు రవి చెయ్యి పట్టుకుని.

'అమ్మా నువ్వూ రా!' అంటూ వాడు కదలేదు.

శేషగిరి, కామాక్షి సామానంతా లోపలకు తీసుకువచ్చేటప్పటికి వరంధామయ్య కాఫీ తాగుతున్నాడు.

'నువ్వూ మొహం కడుక్కోరా కామాక్షీ! కాఫీ తాగుదువుగాని' అంటూ ఆడపడుచును పిల్చింది జానకి.

'నేను రైల్లోనే కడుక్కున్నాను' గోతం మూతివిప్పుతూ అన్నది కామాక్షి.

'అయితే తొందరగా వచ్చి కాఫీ తాగ కూడదూ! అవునే. వింతయినా ఆడపడుచువి' అంటూ మోమాడి, కాఫీగ్లాసు తీసుకువెళ్ళి ఇచ్చింది.

'నువ్వు తీసుకురావటం దేనికి వదినా? నేను వస్తున్నాగా?'

'వరదాకన్నాను, ఏం నేను తీసుకువస్తే ఇవ్వకూడదా?' అన్నది నవ్వుతూ.

వాళ్ళిద్దరూ అట్లా పరిహాసంగా మాట్లాడుకుంటుంటే వరంధామయ్య మనస్సు పొంగిపోయింది. 'భగవంతుడా! నామీద దయ చూపి, కొంత భారం తగ్గించావు' అనుకున్నాడు మనసులో.

జానకి వంటచేస్తుంటే, కామాక్షి అందరికీ స్నానాలకు నీళ్ళు తోడి పెట్టింది. అందరి స్నానాలూ అయ్యేటప్పటికి బట్టలుతికి ఆరేసి, తనూ స్నానంచేసి వచ్చేసరికి, శేషగిరికి ఆఫీసుకెళ్ళే టైం కావటంతో తండ్రీ, కొడుకూ భోజనాలు చేస్తున్నారు. హైదరాబాదు పెద్ద సిటీ అయినా ఆ ఇల్లు గవర్నమెంటు తరఫున వచ్చిందికనుక అద్దె తక్కువ! నాలుగు గదులు, రెండు వరండాలు ఇంటిచుట్టూ అందంగా పెంచిన చిన్న తోటా, కామాక్షికి ఆ వాతావరణం నచ్చింది. వదిన ఇలాంటి ఇంట్లో వుంటే, పల్లెకు వచ్చినప్పుడు నానాబాధా పడ్డది. ఇక్కడ ఆ బాధలుండవు. నేను మాత్రం, ఎప్పుడెప్పుడు పల్లెకు వెళ్ళి, అక్కడ వుండగలను?' అనుకున్నది కామాక్షి.

'వంచేస్తున్నావమ్మా!' అంటూ జానకి పిలవటంతో,


'ఇదుగో! తోటకంతటికీ ప్రారంభమౌతున్నది కదా! గులాబీ కొమ్మలు కత్తిరించి, మందారాలకు పాదులు చేస్తున్నా!' అన్నది.


'నీకెందుకమ్మా శ్రమ రేపు మనిషిని పిలిస్తే వాడే వచ్చి చేస్తాడు.'

కొంచెం నిర్లక్ష్యంగా అన్నది జానకి.

చూడండి
మామూలు పంపు నీటినుండి కల్మషములను ఫిల్టరుచేసి ప్యూరిటాన్ దానిని త్రాగుటకు ఎలా 100% సురక్షితము చేస్తుందో.

కలరా, టైఫాయిడ్, రక్తవిరేచనములు,
గాస్ట్రో-ఎంటెరైటిస్ మొదలైన నీటి ద్వారా సంక్రమించే
జబ్బులు రాకుండా ఇంతకంటె మరో మంచి హామీ లేదు.





ప్యూరిటాన్ తేలికైనది, పటిష్టమైనది.
ఒక చోటు నుండి మరొక చోటికి
తీసుకు పోవటానికి అనుకూలమైనది,
శుభ్రపరచుటకు వీలైనది.



నేడే ఒక ప్యూరిటాన్ తెచ్చుకోండి మీకు ఆప్తులైన వారి కోసం వాడదగినది.

బల్సారా

BALSARA

CHAITRA-BLS-IV TEL

భూమి గుండ్రంగా ఉంది

'ఈ కాస్త పనికి మనిషెందుకు వదినా! నాకు మొక్కలంటే ఇష్టం. రోజూ కాసేపు మొక్కలకని సేవచేస్తా!' అన్నది మల్లెమొగ్గలు కోస్తూ కామాక్షి.

'అమ్మా పూలు పెట్టవూ?' అంటూ జానకిని చుట్టుముట్టారు ఆడపిల్లలు.

'ఉండండమ్మా! మీ అత్త వచ్చిన దగ్గర్నుంచి, ఆమె పూలుకోసి, మాలలల్లి జడనిండా పెట్టుకునేది' అన్నది నవ్వుతూ.

'అయిపోయింది వదినా! ఈవేళ ఆఫీస్నుంచి వచ్చేసరికి ఆలస్యమైంది' అంటూ ఒడినిండా పూలుకోసి తీసుకువచ్చి, పెద్దమాల కట్టింది.

'త్వరగా తెముల్చు సినిమాకు వెళ్దాం' అన్నది జానకి తల్లో పూలు పెట్టుకుంటూ.

'నువ్వూ, అన్నయ్యా వెళ్ళిరండి, నేనెందుకూ!' అంటూ కిందపడ్డ పూల తొడిమలు ఏరి, తీసుకుని లోపలికి వెళ్ళింది కామాక్షి. ఆమె వెనకే తనూ వెళ్తూ, 'నేనెందుకంటావేమిటి? మీ అన్నయ్య మూడు టిక్కెట్లు తీసుకుంటానన్నారు' అంటూ కామాక్షి సమాధానం వినటం ఇష్టంలేక దానిలాగా దొడ్లోకి వెళ్ళింది.

తనకంతగా ఇష్టంలేకపోయినా, జానకి బలవంతంమీద బయల్దేరక తప్పలేదు కామాక్షికి.

ఆడపడుచుని తీసుకువెళ్ళి తన స్నేహితురాళ్ళందరికీ పరిచయం చేసింది జానకి. పెద్దగ చదువుకోకపోయినా, నలుగురితో ఎంతో ప్రేమగా, మర్యాదగా మాట్లాడగల నేర్పు వున్నది కామాక్షికి. అందుకే జానకి స్నేహితురాళ్ళు, 'మీ వదినగారికి తీరకపోయినా, మీరు వస్తూండండి' అంటూ వీడ్కోలు చెప్పారు.

వెన్నెల సాయంకాలాల్లో, [illegible] ముస్తాబై జంటలు జంటలుగా తిరుగుతున్నవాళ్ళను చూసి ఎంతో మురిసిపోయేది కామాక్షి. పబ్లిక్‌గార్డెన్‌లోనూ, టాంక్ బండ్‌మీదా ఎక్కడచూసినా, వయ్యారాలూ ఒలికిస్తూ, చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న జంటలను చూసి, తనేం పోగొట్టుకున్నదో గుర్తు వచ్చి బాధ పడేది. ఒకరోజు జానకి మహిళామండలినుంచి వస్తూ, 'రేపు మా క్లబ్బువాళ్ళంతా ఎక్స్‌కర్షన్ వెడుతున్నారు. నేను కూడా టిక్కెట్టు కొన్నాను. దానిమీద నువ్వెళ్ళిరా' అన్నది.

'నాకంతా కొత్త. నే వెళ్ళను.' అన్నది కామాక్షి.

'ప్రతిదానికీ నే వెళ్ళను అంటావు. నీకు మాత్రం చూడాలని వుండదూ? ఎప్పుడూ చూడలేదు కదా! నలుగురితో సరదాగా వెళ్ళిరా!' అన్నది.

అలా తన కిష్టం లేకపోయినా జానకి బలవంతంమీద ఒక్కొక్కసారి వెళ్ళేది. ఆకాశాన్నంటే భవనాలూ, విశాలమైన తారురోడ్లూ, అక్కడక్కడ ఫౌంటెన్సు, అద్దాలకేసుల్లోనుంచి కనబడుతున్న అందమైన షాపులూ, రంగు రంగుల దీప కాంతితో రాత్రిపూట దిక్కుల్ని [illegible] చూస్తుంటే భూలోకస్వర్గంలో వున్నట్టనిపించేది కామాక్షికి.

ఆ వేళ రాత్రి భోజనాలు చేస్తున్నప్పుడు 'నువ్వు చదువుకోరాదూ!' అన్నది జానకి కామాక్షితో.

'ఇప్పుడు నాకేం చదువమ్మా! ముందు రవిని బళ్ళో చేర్పించాలి' అన్నది. 'మా ఫ్రెండు చెల్లెలు చక్కగా చదువుకుని, నెలకు రెండువందలు సంపాయించుకుంటున్నది.'

కామాక్షి మాట్లాడలేదు.

మళ్ళీ జానకే అన్నది. 'అప్పటికీ అంత వైరాగ్యంగా మాట్లాడకు. నీకు మాత్రం మంచిబట్టలు కట్టుకోవాలని, ఒకరి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడకుండా స్వతంత్రంగా బ్రతకాలని లేదూ! ఈ వయసులో ఇంత వైరాగ్యానికి అలవాటుపడ్డ నిన్ను చూస్తుంటే, నా కడుపు తరుక్కుపోతున్నది.' జానకి మాటల్లో ఆర్ద్రత ధ్వనించింది. ఆమె మాటలకు కామాక్షి కనుకొలకుల్లో రెండు నీటిబిందువులు నిల్చినాయి. అవి జానకి కంటపడకుండా గబగబా దొడ్లోకి వెళ్ళింది. అప్పుడే వంటింట్లోకి వస్తున్న పరంధామయ్య, 'ఏమిటమ్మా! అది అలా వెళ్ళిపోతున్నది?' అన్నాడు పీటమీద కూర్చుంటూ.

'ఏంలేదు కామాక్షిని చదువుకోమన్నాను. ఇప్పుడు నాకేం చదువు అంటూ లోపలికి వెళ్ళింది.'

బాత్‌రూంలోనుంచి వస్తున్న శేషగిరి, 'ఇద్దరూ దేన్నిగురించో చర్చిస్తున్నారు' అని భార్యను అడిగాడు.

'[illegible]

తెలిసి ఉద్యోగమైనా అన్యాయం కోసం అందరికీ గా దాన్ని వదిలించివుంటే...'

'ఇప్పుడు మాత్రమేం! అది పల్లెటూరు కనుక అన్నిటికీ తప్పుపడతారు. ఇక్కడ ఎంతోమంది చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నాం' కోడలిమాటకు వరంధామయ్య సమాధానం చెప్పలేదు.

'మీ చెల్లెల్ని సమితిలో చేర్పిద్దామనుకుంటున్నాం. రెండేళ్ళు కష్టపడి చదివితే మా ఫైనలియర్ పై ఉద్యోగం 'స' కటుంది.' మామగారు మౌనం వహించటంతో, భర్త ముఖంలోకి చూస్తూ అన్నది జానకి.

'అప్పటిక్ అంత ఆలోచన లేకపోయింది గానీ, కామాక్షి ముడుక్కుంది. ఏం నాన్నా! నీకూ ఇష్టమేగా!' తండ్రివైపు చూస్తూ అన్నాడు శేషగిరి.

'మీ ఇష్టం, నేను పెద్దవాణ్ణయిపోయాను. ఇంకా నాదేముంటి? దానికి తల్లీ, తండ్రీ మీరే!' అప్పంలో మూరకలుపుతూ అన్నాడు వరంధామయ్య. కోపం పోల్లా వాణ్ణి వంటయింట్లో సంభాషణ వింటున్న కామాక్షి తన జీవితంలో రాబోతున్న మార్పుని గురించి ఆలోచిస్తూ ప్రక్కొ తొప్పి నుర్చిపోయింది. ఇక్కడికి వచ్చినప్పటినుంచీ, ఇప్పటికప్పుడు కొత్త ఆచన్లు, కొత్త అనుభవాలు, కొత్తవాళ్ళ పరిచయాలు అర్థం కాని ఆమె మంచంమీద పడుకున్నదన్నమాటేగానీ, కన్నుమూతపడలేదు. 'పదిహేన్నాడా తనగురించే ఆలోచిస్తున్నది. తన అవసరాలూ, కోరికలూ తనకంటే ఆమెకే బాగా తెల్సు. ఇలాగోలా కష్టపడి చదువుకుంటే నా బ్రతుకు నేను బ్రతకవచ్చు. కన్నమమకారంకొద్దీ పోషిస్తున్నారేగానీ ఎవరికిమాత్రం ఏముంది చేస్తున్నారు. పైగా రెండేళ్ళపాటు కొంతఖర్చు. అన్నీ ఒక్క రెక్క మీద అన్నయ్యేంచేస్తాడు. పుస్తకం పట్టుకుచదివి ఏన్నేళ్ళయిందో! ఇప్పుడు నేను చదవగలనా? ఏమైనాసరే, ఇంత ఇష్టమైనాసరే వదిలిపెట్టను. వాడి చదువు కోసం ముందు నేను చదువుకోవాల్సిందే! ఆలోచన్లతోనే తెల్లవారిపోయింది కామాక్షికి.

(ఇంకా వుంది)

దసరా పాట్లు!


కె. రామలక్ష్మి



ఈ సంవత్సరం కూడా పండగలూ పబ్బాలూ రాకుండా చూడదేందుకు పంచాంగం? అప్పటికి ఏదో చిన్న శంక పెట్టి తప్పించుకునే మార్గం చూపెట్టే—పురోహితుల పెళ్లి తతంగంలో చిరుకట్నాలను ఎలా తప్పించలేరో—యీ పంచాంగం పండగలనీ అలాగే తప్పించలేదు. బంగారం బదులు వెండీ, వెండికి బదులు రాంకోటి—ఏదీ లేకపోతే —యిప్పి అక్షింతలూ నీళ్లూ వదలమంటారు. 'పదివేల కట్న వరహాలు!' అంటూ చదివిన పురోహితుడు అదే వరసలో మిడి వలె నో పావలా అనేస్తాడు... దసరా నూ అలాగే జరిపించాలని నిర్ణయించాను!

గత ఆరుమాసాలుగా ఖరీదులు ఆకాశం కేసి డబ్బులు అతఃపాతాళం జేసి చూస్తున్నాయి. పుట్టిన ముహూర్తం తిథి వార నక్షత్రాలు, శుక్రవారాలు, గణపతి పూజలు, పిల్లల పుట్టిన రోజులు — న్యాయ ధర్మమూ అంటూ జన్మాష్టమి, జంధ్యం ధర్మమూ అని పౌర్ణమి యిచ్చి ఎలాగో ముక్కు మూసుకుని పిల్లల సరదాలుగాని ఆయనగారి నవలీ పట్టించుకోకుండా గడిపేశాను. కాని దసరా ఎలా గడుస్తుంది?


పక్కింటాయన అయితే యీ సీజన్‌లో సరదాగా వుంటాడు. అన్ని పండగలూ ఒక లెక్క. ఆయనగారికి దీపావళి ముందు పెలా పదిహేను రోజులూ ఒక లెక్క. ఎప్పుడూ పోస్టుమాను కూడా రాని వాళ్ళ కొంపకి—వచ్చే పోయే వాళ్ళ సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. 'సీజను కదండీ, శ్రీ పెప్పులూ గట్రా పొద్దు చుట్టూ తిరక్క తప్పదు. చేయి ఆడకపోతే తప్పదు' అన్నాడు నాకు తెలిసిన నో కొట్టువాడు. పూర్తో నోటు మార్పుచేసి యిస్తే హాయిగా



అంచాల చట్టం కింద సెటిల్ చేద్దాం' అన్నాను. 'అక్కడికి బోడి ఆలోచన నాకిప్పటిదాకా రాలేదనుకున్నారా' అన్నట్టు చూశాడు! 'లాభం లేదమ్మగారూ, మనం అక్కడుండగానే ఆ యిల్లాలు నెల్పి ఆ నోటు చిల్లర చేసేస్తుంది!' అన్నాడు. నాకు వాడిని చూస్తే జాలేసింది. వ్యాపారంకోసం యీ లంచం కూడా పెట్టుబడిలో లెక్క వేసేస్తారు కాబోలు అనుకున్నాను!

'నువ్వు పెన్షను మెంబరువేనా అవకూడదూ. హాయిగా సినిమాలేనా ఫ్రీగా చూసే వాళ్ళం—దానికీ డబ్బు కావాలి—' అంటూ నా పెద్దకూతురు సాధిస్తుంది. దాని కష్టాలు దానికి వుంటాయే తల్లీ అంటే చిన్న ముండకదూ అర్థం కాదు. పండగ ముందు రిలీజులు ఎక్కువ కదా — పండగ రోజుల్లో సినిమాలు చూసేది పండగనాడు తృప్తిగా గాంపేర్చి పూరుకోవచ్చునని దాని ఉద్దేశ్యం. మేం యీ సంగతి చెప్పుకుంటూ వుంటే నో ప్రొడ్యూసరుగారొచ్చారు. మమ్మల్ని చూసి తలపట్టుకున్నారు. పెన్షనంటే సరదాగా వుందటమ్మా, అదీ ఏ గవర్నమెంటు ఆఫీసుకీ తీసిపోదు. దసరాలకి 'మేం పదిమందిమి సార్, మేం నల్గురం సార్, మేం ముప్ఫయిమందిమి సార్—అంటూ బ్యాంకువాళ్ళు, ఎలక్ట్రిసిటీ వాళ్ళు, టెలిఫోనువాళ్ళు, మునిసిపాలిటీ వాళ్లూ పోలీసువాళ్లూ—అంతా వస్తారు. పేద పది ఒక్కొక్కళ్ళకి పావలా చందుప చేసినా ఎంతౌతుంది? యిక్కడా అంతే. 'మేం నల్గురం గుమాస్తాలం సార్, మేం యిద్దరం ఎటెండర్లం సార్, మమ్మల్ని ప్యూన్ల లెక్కలో వేయకండి' అంటూ చుట్టు ముట్టేస్తారు. ముట్టి ... ముట్టాక కూడ కట్టు తప్పవు. మా బొమ్మ మాకిస్తే చాలు దా గారికం ... సంతోషం! అని తెమ్మకుంటాం. 'మా పండగ అదే తల్లీ అనే' అన్నారు ఆత్రేయ ... లాగులా!

హరి హరీ, మన చుట్టూ వాళ్లింత కష్టపడుతున్నప్పుడు మనం పండగలని పిన్నార్ చేద్దాం అన్నా పండగ పాడ విడి ఎగ్గొట్టడానికి చాన్సు దొరికిందన్న ఉత్సా



హంతో. 'కాలేజిలో నా పరువు పోతుంది!' అని పిల్లలు. మమ్మీ నేను 'పెద్ద బొమ్మల కొలువు పెడతాం' అని చెప్పేశాను' అంటుంది చిన్నకూతురు. 'ఫ్రెండ్సునుంచో బూరెలు చేస్తానని ప్రామిస్ చేశావు. మరిచి పోయావా?' అంటాడాయన!

సరే, దసరాలో మనం ఏమైనా ఉండు కోవాలంటే యీ పది పదిహేను రోజులు ఒంటిపొద్దులు చెయ్యాలి అన్నాను. కాని మన కొంపల్లో అన్నం పొద్దే చపుక—ఒంటి పొద్దుకంటే—పూరీ—పిండి కెక్కడికి? ఇడ్లీ—ఉప్పుడు బియ్యం దొరికి చస్తాయా? దోసె—మానె ఎలా కొనాలి?...నా పరదా అంతా చచ్చింది. కొట్లో అరువుంది కనక ఖరీదెక్కువైనా కొత్త బట్టలు కొనవచ్చు. దసరా కొలువుకి అందరూ పిలుస్తారు—

కొబ్బరికాయ కొట్టాయానివేదా చెయ్యమ్మా అన్నా. 'మమ్మీ మొన్న పెళ్ళివారి వంటి మరిచావా ?' అంది కోపంగా మా పెద్ద కూతురు— అప్పుడు. చక్కని ప్లాస్టిక్ కవర్, పైన అందరిగా అమ్మ. లోపల తిండిన ఏ బత్తాయి వందు — విమ్మ కాయంత కూడా లేదు! నాకు వుమారు ముంది...దనరాకేదో ఒంక పెట్టాలి తప్పదు అనుకొంటూ ప్రారంభించుకొన్న పెళ్ళిగ... అంటూ ఆపించింది నా చిన్న కూతురు. ఏ మునలి ప్రాణమో పాపం — అనుకుంట్యూ అందుకున్నా. కాగ...యినాదోయ్. ●

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి—

బి.ఎన్.ఆర్, తుని

నేను మీ యింటికి అతిథిగా వస్తే ?

పేద కాని శైలిలో వస్తే— లాభం లేదు. అలాంటప్పుడు వచ్చి, 'వాళ్ళింటికి వెడితే మంచి పి ...వా యివ్వరు' అని చెప్పడంలో అర్థం లేదు. మేం పట్నం వాసులం. మా బ్రతుకులు గడియారపు ముళ్ళతో పోటీపడి సాగుతాయి. అతిథి అభ్యాగతులకి అందులో చోటు చాలా తక్కువ! చుట్టపక్కాలకి అసలే చోటు వుండదు.!!

ఎమ్.వి.ఎస్, చిట్‌కుంద్

శిలారూపంలో వున్న భగవంతుని మానవులు ఎంతో భక్తితో పూజిస్తారు గని దేవితో సమానమగు అమ్మను, దేవునితో సమానం అగు తండ్రిని అంత భక్తితో పూజించరు. ఎందుకు ?

పిచ్చి నాన్నా! తల్లీ తండ్రీ బ్రతికున్న వాళ్ళు. వాళ్ళకి డిమాండ్స్ వుంటాయి. ప్రశ్నిస్తారు. సాధిస్తారు. దేవుడలా కాదే! నైవేద్యం కూడా మనకే యిచ్చేస్తాడు. హాయిగా—

ఎమ్.ఎస్, విశాఖపట్నం

మాలతీ చందూర్ని చదువుతుంటే మహా విజ్ఞానయుతంగాను, పురాణం సీతని చదువుతూంటే ఎంతో సరళంగాను సహజంగాను వుంటుంది. ఇక మిమ్మల్ని చదువుతుంటే మీ అహంభావం తప్ప మరేం కనిపించదు...చిన్న సలహా—మీ జవాబులు కూడా మీ కవితాశక్తిని జోడించి సరళంగా రాస్తూంటారని ఆశిస్తాను.

మీ ఆశ ఉట్టి ఎండమావి. మా నాన్నే బ్రతికుంటే మీ ఉత్తరం చదివి— హాయిగా నవ్వి 'అహంభావి, చిరంజీవి— అని నో ఉపాధి పారేసే వారు! లాభం లేదు సార్! నాది పూర్తిగా ముదిరిన పిచ్చి నాకింక అలా దూదీ వెన్న పూసా.....అంటూ అతి మృదువుగా మాట్లాడ్డం రాదు. నేర్చుకుంటే వచ్చే వయస్సూ కాదు. మీ కోరిక తీరాలంటే—విజ్ఞానానికి మాలతిని సరళానికి సీతనీ పొగరుకి నన్నూ చదువుకుని తృప్తి పడండి.

ఆర్.ఎల్.వి, సికింద్రాబాదు

మనిషి జీవితం నీటి బుడగతో ఎందుకు పోల్చారు ?

ఉన్నంత సేపూ ఇంద్ర ధనస్సులు పరచుకొని నీటి బుడగ ఎంత అందంగా వుంటుందో చూశారా? జీవితం అంతే.

ప్రశ్నలకు జవాబులు యిచ్చినందుకు హారితో షికం ఏమైనా పుచ్చుకొంటారా ?

మీదగ్గర మంచి కాదు?

ఎస్ ఆర్.ఆర్, బొబ్బిలి

కేవలం మీ ప్రశ్నావళి చదువుతున్నప్పుడే స్త్రీ పురుషులు శత్రువులగాను — ఒకరి నొకరు దూషించుకొనే భావంతో— మన సెంతో చికాకు చేసుకోవడం జరుగుతుంది...

ఆలోచన ఆచరణకి నాంది. పరవాలేదు. అలా చికాకు పడండి కొన్నాళ్ళు. మరీ అలా పిల్లిలా కళ్ళు మూసుకు పాలు తాగుతూ—లోకం అంతా చూడ్డం లేదనుకుంటే సరిపోదు.!!

వి.ఆర్ ఆర్, విశాఖపట్నం

మీరు అన్నిటా తల దూరుస్తూ వెంగలి పోతూ వుంటారు దేనికి ?

నిజానికి అన్నిటా 'తలెత్తుకు తిరగడానికి తల దూర్చడానికీ' చాలా తేడా వుంది. బ్రదర్, ఆతేడా తెలుసుకునే— మసులుతాను నేను!

ఎన్.ఎస్ ఆర్, మద్రాసు

మగవారంటే మీకు చులకన భావం అని విన్నాను. మీరూ ఒక మగవానికి భార్య అని మరిచిపోకండి.

థాంక్ గాడ్, నాభర్త—'రైట్ ఆఫ్ ఈక్వాలిటీ' నమ్మిన వ్యక్తి. అది నమ్మని మగవాళ్ళంటేనే—నాకు చులకన భావం.

పి పి.ఆర్, రాజమండ్రి

ఇంతకీ 'జీవితం' చిత్రకథ ఎవరు రాసినట్టు? పబ్లిసిటీలో కథ : ఆనందరామం అని మూలకథ: మాలతీదేవి అని రాశారేం?

పి. పి. రెడ్డి అనే దర్శకుల మధుసూధనరావు గారనే దర్శకునికీ కథ చెప్పగా సదరు దర్శకులు ఆనందరామంగారికి చెప్పగా, ఆమె ఆ కథను, 'ప్రేమ మాత్రం' నవలగా రచించగా—దానికి సలనచిత్ర రూపాన్ని కె. ఎస్. ప్రకాశరావుగారివ్వగా దాని అసలుకథ చాలా కాలం క్రిందట శ్రీమతి, మాలతీదేవి రాసి అచ్చువేసిందని వినికిడి.

టి.జె.ఆర్, జంషెడ్‌పూరు

హోటళ్ళలో జాతిభేదము లేకుండా భోజనం చేస్తారు. యింట్లో చెయ్యడానికి జాతి — కులం అంటారు. మన తెలుగువాళ్ళు మారుతారా ?

మారరు, మారరు, ఎందుకంటారా! మనవాళ్ళవి ద్వంద్వ వ్యక్తిత్వాలు—వాళ్ళకు పబ్లిక్ ముఖం వేరు. ప్రయివేటు ముఖం వేరు. ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3
Editor : S. Radhakrishna.